


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 27, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# సమానత్వం రాజ్యాంగం అభిమతం

- ఇది అన్ని మతాలకు పవిత్ర గ్రంథం : ఏపీ సీఎం చంద్రబాబు
- రాజ్యాంగ దుర్వినియోగం తగదు
- ఓటుతో జనమే బుద్ధి చెబుతారు
- రాజ్యాంగం మంచిదే
- అమలు చేసేటోళ్లే చెడ్డోళ్లు కావొద్దు
- ఇక విద్యార్థులకు రాజ్యాంగప్రతితో అవగాహన
- ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి
- సచివాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




అక్షరవిజేత,వెలగపూడి :


భారత రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. 299 మంది విశిష్ఠ వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు.. పదకొండు మంది ఏపీ నుంచీ రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు. రాజ్యాంగ రచనలో పాల్గొన్న ఏపీ మేధావులకు నివాళులర్పించాలని కోరారు. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, సవిత, ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్,

-మిగతా2లో

# ఇంకా.. ఎన్నాళ్లీ మౌనం



- సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ,ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ టార్గెట్‌గా విమర్శలు
- రాజకీయంగా మౌన దీక్షలో బీఆర్ఎస్ చీఫ్



అక్షరవిజేత,హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణలో రాజకీయాలు గత కొద్ది రోజులుగా సలసల కాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ,ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మాత్రం రాజకీయంగా మౌన దీక్షలో ఉన్నారు. రేవంత్ రెడ్డి ఎంతగా విమర్శలు ఎక్కుపెట్టినా..సైలంట్‌గా వాచ్ చేస్తున్నారు తప్ప రియాక్ట్ అవడం లేదు. ఈ మౌనం దేనికి అనే డౌట్ పార్టీ నేతల్లో కూడా ఉంది. రాజకీయాల్లో ఒక్కో లీడర్‌ది ఒక్కో శైలి. కొందరు నిత్యం ప్రజల మధ్య తిరుగుతుంటారు. కొందరు నిత్యం మీడియాలో కనపడుతూ ప్రజల్లో తమ గుర్తు చెరిగిపోకూడదని భావిస్తారు. మరి కొందరు కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తూ ప్రజల మెదళ్లలో నాటుకుపోవడానికి ప్రయత్నిస్తారు. మరి కొందరు మితభాషిగా ఉంటారు. ఇంకొందరు మౌనంతో తమ ఉద్దేశాలు చాటి చెబుతారు. మరి కేసీఆర్ మౌనం దేనికి సంకేతం. కొన్ని నెలలుగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం లేదు. మీడియా సమక్షంలో కూడా పెద్దగా మాట్లాడింది లేదు. పార్టీ కార్యక్రమాల్లోనూ కనపడం లేదు. ఎన్నికల తర్వాత కేసీఆర్‌కు తుంటి ఎముక విరగడం, ఆసుపత్రిలో ఆయన చికిత్స తీసుకోవడం తెలిసిందే. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయన్ని పరామర్శించారు.

-మిగతా2లో



వివరాలు 2లో..

## అదానికి హాయ్ చెప్తే .. ఇంత డ్రామా చేస్తారా

కెటిఆర్‌పై మంత్రి పొంగులేటి ఫైర్

## చిట్టినాయుడికి చిప్ దొబ్బింది

- రేవంత్‌పై కేటీఆర్ ఫైర్
- వాస్తవాలను ప్రశ్నిస్తే సైకోని అవుతానా?
- మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమెవ్వరు
- తప్పు మీరు చేసి మా మీద రుద్దే యత్నాలు
- అవన్నీ కేంద్రం అదానికి ఇచ్చినవేనని స్పష్టం




వివరాలు 2లో..



## సమాజానికి రాజ్యంగం మూలస్థంబం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అక్షరవిజేత, న్యూఢిల్లీ:

పేదల జీవన విధానం మెరుగు పర్చేందుకే రాజ్యాంగం రూపొందించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 2015 నవంబర్ 26 నుంచి రాజ్యాంగ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ రాజ్యంగ రూపకల్పనలో మార్గదర్శకులన్నారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

-మిగతా2లో

## మోడీ రాజ్యాంగాన్ని చదవలేదు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



వివరాలు 2లో..

## తెలంగాణకు మరో 3 ఎయిర్ పోర్టులు

వివరాలు 2లో..



## రాములమ్మ... ఓ రాములమ్మా...



అక్షరవిజేత,హైదరాబాద్ :

కాంగ్రెస్ నాయకురాలు, ప్రముఖ సినీ నటి విజయశాంతి మళ్లీ రాజకీయంగా బిజీ కావాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఏకంగా కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలను కలసేందుకు ఆమె ప్రయత్నిస్తున్నట్లు టాక్. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 నవంబర్‌లో బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు రాములమ్మ.ఆమెను కాంగ్రెస్ అధిష్టానం ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్, కన్వీనర్‌గా నియమించింది.

-మిగతా2లో

## గులాబీ జెండా.. లేకుండా కవిత...

అక్షరవిజేత,హైదరాబాద్ :



బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత తెలంగాణ బీసీ కమిషన్ ను కలిశారు. ఆమె పర్యటనలో ఎక్కడా బీఆర్ఎస్ నేతలు కనిపించలేదు. అలాగే బీఆర్ఎస్ కండువాలు కూడా. తెలంగాణ జాగృతి పేరుతో ఆమె

-మిగతా2లో

# అదానికి హాయ్ చెప్తే .. ఇంత డ్రామా చేస్తారా

**అక్షరవిజేత, హైదరాబాద్:**

తాను వ్యాపారవేత్త అదానీకి హాయ్ చెప్పానని, దానికే కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి. నేడు హైదరాబాద్‌తో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ‘అదానీ తానేను హైదరాబాద్లోని ఒక హొటల్లో లిఫ్ట్ దగ్గర కలిశామని వెల్లడించారు.. పాత పరిచయంతో అదానీకి హాయ్ చెపితే దానికి ఇంత డ్రామా చేస్తారా అంటూ నిలదీశారు. అదానీతో పదేండ్లు అంటకాగింది బీఆర్ఎస్ పార్టీయేనని కౌంటర్ ఇచ్చారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అదానీతో చాలా ఒప్పందాలు చేసుకుందని ఆరోపించారు. అదానీకి బీఆర్ఎస్ ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలా వద్దా క్లియర్గా చెప్పాలని కెటిఆర్ ను ప్రశ్నించారు.. మనసులో ఏదో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై అదానీ మార్క్ వేస్తారా అంటూ పొంగులేటి మండిపడ్డారు.. మా నాన్న తర్వాత మీ నాన్ననే (కెసిఆర్) ఎక్కువగా నమ్మానని, అయితే ఐదేళ్లు తడిబట్టతో నా గొంతు కోశారు’ అని అవేదన వ్యక్తం చేశారు.

# చిట్టినాయుడికి చిప్ దొబ్బింది

**అక్షరవిజేత, హైదరాబాద్:**

తాము అదానీని ఎంకరేజ్ చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నీ లెక్క ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఫ్రస్ట్రేషన్‌లో తనను తిడుతున్నావ్ సరే తనకు ఏమీ ఫరక్ పడదన్నారు. ప్రశ్నిస్తే తాను సైకోనా అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కొండారెడ్డిపల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా అని నిలదీశారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివని ఫైరయ్యారు. ఏం చేస్తావో చేసుకో, తాము నీకు భయపడేవాళ్ల కాదన్నారు.

**రాహుల్ గాంధీ సీరియస్‌తోనే..**

అదాని అంశంపై కెటిఆర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయడం వల్లే సీఎం రేవంత్ అదానీ ఇచ్చిన వంద కోట్లు తిరస్కరించారని ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. రాహుల్ తిట్టినందుకు రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాతున్నారని మండిపడ్డారు కెటిఆర్ . చిట్టినాయుడికి చిప్ దొబ్బినట్లు అనిపిస్తున్నదని అంటూ అదానీతో బీఆర్ఎస్ అనుబంధం ఉందని రేవంత్ ఆరోపించారని అయితే అందులో నిజం లేదన్నారు..

**ఆ ప్రాజెక్టులు రాష్ట్రం పరిధిలో ఉంటాయా?**

జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా?. రక్షణ శాఖ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయా?. ఎంపీగా పనిచేసినోడికి ఈ మాత్రం తెలియదా?. 700 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రాజెక్టు కూడా కేంద్రానిదే. డ్రైపోర్ట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. కేంద్రం అనుమతి ఇస్తే డ్రైపోర్టు నిర్మాణం జరుగుతుంది ఇవన్నీ కేంద్రం అదానికి ఇచ్చిన కాంట్రాక్ట్ లని వివరించారు.. ఇవన్నీ మాకు అంటగట్టడమే ఏమిటని రేవంత్ ను నిలదీశారు. దావోస్లో తాను అదానీని బరాబర్ కలిశానని స్పష్టం చేశారు. మీ మాదిరి కోహినూరులో కాళ్ళు పట్టుకోలేదని చురుకలంటించారు. కేసీఆర్ హాయాంలో అదానీని ఎప్పుడు ప్రోత్సహించలేదని, . అదానీకి రేవంత్ రెడ్ కార్పెట్ వేస్తే.. మేం రెడ్ సిగ్నల్ చూపిందామని వివరించారు.ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఢిల్లీ నుంచి 8 రూపాయలు కూడా తీసుకురాలేదని, .28సార్లు ఢిల్లీ వెళ్ళి.. రేవంత్ 28 రూపాయలు కూడా తీసుకురాలేదని కెటిఆర్ గుర్తు చేశారు.. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 48 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారన్నారు., వాంకిడి గురుకుల విద్యార్థి శైలజది ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. తల్లిదండ్రుల మాదిరి చూసుకోవాల్సిన ప్రభుత్వమే విద్యార్థులను చంపేస్తోందన్నారు.గురుకుల విద్యార్థుల హత్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం’అని కేటీఆర్ హెచ్చరించారు.

# ఇంకా ఎన్నాళ్లీ మౌనం

కోలుకున్నాక కేసీఆర్ ఎక్కువగా బయటకు వచ్చింది లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తనను కలిసేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులను మాత్రం ఆయన పలకరించారు. ఆ తర్వాత జరిగిన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడారు. రైతు సమస్యలపై నల్గొండ, కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ఆ మధ్యలో తెలంగాణ భవన్‌లో జరిగిన ఒకటి, రెండు సమావేశాల్లో కూడా పాల్గొన్నారు. తర్వాత సైలెంట్ అయిపోయారు. తాజాగా పాలకుర్తి నియోజకవర్గ నేతలతో తన ఫాం హౌస్‌లోనే సమావేశమయ్యారు. అంతే తప్ప మరే ఇతర కార్యక్రమాల్లో కేసీఆర్ పాల్గొనలేదు. పూర్తిగా బయటకు రావడమే మానేశారు. అయితే ఇంతగా కేసీఆర్ ఎందుకు తెరవెనుకకు వెళ్లిపోయారు అన్న చర్చ సాగుతోందిరేవంత్ రెడ్డి ఎంతగా రెచ్చగొట్టేలా మాట్లాడినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ లీడర్ హరీశ్ రావు మాత్రమే కౌంటర్లు ఇస్తున్నారు. కేసీఆర్ మాత్రం సీఎం వ్యాఖ్యలపై ఎలాంటి కామెంట్స్ చేయడం లేదు. ఇటీవల పాలకుర్తి కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడినప్పుడు కూడా రాష్ట్రానికి నాయకత్వం వహించే వారు ఎలా ఉండాలి అంటూ చురకలు వేసే ప్రయత్నం చేశారు తప్ప రేవంత్ రెడ్డి పేరు ఉచ్చరించలేదు. పది నెలల కాలంలో ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారే తప్ప ఎక్కడా రేవంత్ రెడ్డి తనపై నేరుగా చేస్తోన్న విమర్శలకు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేయలేదు. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా కేటీఆర్, హరీశ్ రావు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,జగదీశ్ రెడ్డి, మధుసూదనాచారి వంటి సీనియర్లు మాట్లాడుతున్నారు తప్ప కేసీఆర్ మాత్రం నోరు మెదపడం లేదు.ఇప్పటి వరకు కేసీఆర్ రాజకీయాలు దగ్గరగా పరిశీలించిన వారు , సన్నిహితులు చెప్పేది ఏంటంటే.. మౌనంగా ఉండటం కూడా ఓ స్ట్రాటజీ అంటారు. ఇదే స్ట్రాటజీని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సైతం అవలంభించేవారు. కేసీఆర్ కూడా ఇదే వ్యూహంతో ఉన్నారా అన్న చర్చ సాగుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలోను కేసీఆర్ ఇదే వ్యవహార శైలితో ఉండే వారు. తెలంగాణ ఎత్తుగడలు ఆలోచిస్తూ, సమయం సందర్భం వచ్చినప్పుడే, ప్రజల్లోకి వెళ్లేవారని, మౌనంగా వేచి చూడటం అనేది కూడా ఒక వ్యూహమే అని కేసీఆర్ సన్నిహితులు చెబుతున్నారు. ఏ విషయంలో అయినా ఓ లీడర్ ప్రజా సమస్యలపై నాయకత్వం వహించాలంటే, ఆ సమస్యలపై ప్రజల నుంచే డిమాండ్, ప్రజలు బహిరంగంగా ఆ సమస్యలపై మాట్లాడే పరిస్థితి రావాలి. అప్పడే ప్రజలు తమ సమస్యలపై పోరాడేందుకు వచ్చే వ్యక్తి నాయకత్వాన్ని ఆమోదిస్తారు. తెలంగాణ ఓటరు తమ నాయకత్వాన్నికాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి పాలనా పగ్గాలు స్వీకరించి ఏడాది కావోస్తోంది. ఇచ్చిన హమీలు నెరవేర్చుతున్నారా లేదా, పాలనా తీరు ఎలా ఉందో ప్రజలు బేరీజు వేసుకునేందుకు సమయం ఇవ్వాలన్నది కేసీఆర్ ఆలోచనగా గులాబీ నేతలు చెబుతున్నారు. అందుకే ఇటీవల కలిసిన పాలకుర్తి కార్యకర్తల మీటింగ్ లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమవుతుందన్న వ్యాఖ్యలను కేసీఆర్ చేశారని చెబుతున్నారు. ప్రజలు తమకు తాముగా తమ సమస్యలను, అర్థమయ్యే వరకు అంత త్వరగా ఓ పార్టీని గాని, లీడర్ షిప్ ను గాని ప్రజలు ఆమోదించరన్న స్పృహతోనే కేసీఆర్ వేచి చూసే ధోరణితో ఉన్నారనేది గులాబీ నేతలు విశ్లేషణ. జనవరి 15 తర్వాత కేసీఆర్ రాజకీయంగా చక్రం తిప్పుతారని బీఆర్ఎస్ వర్గాలు అంటున్నాయి. ఇటీవలే మీడియా చిట్ చాట్ లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే ఈ మాట చెప్పడంతో పార్టీలోను కొంత ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీ సమావేశాల్లోను, పబ్లిక్‌లోను కేసీఆర్ ఏ వ్యూహంతో వస్తారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ఈ ఏడాది రేవంత్ సర్కార్ పాలన, ఇచ్చిన హమీల అమలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టే రీతిలో కేసీఆర్ వ్యూహాలు ఉంటాయని చెబుతున్నారు. ఇంతకు మునుపు కేసీఆర్ వర్సెస్ చంద్రబాబు, కేసీఆర్ వర్సెస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ వర్సెస్ బీజేపీ, రాజకీయాలు చూశాం. ఇక రానున్న రోజుల్లో కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డి కాంబినేషన్ రాజకీయాలు ఎలా ఉంటాయన్న ఆసక్తి పొలిటికల్ సర్కిల్ లో నెలకొంది. కేసీఆర్ అన్నింట్లో సీనియర్ అయినా, అధికార పీఠం తిరిగి గులాబీ నేతకు దక్కకుండా చేయడంలో రేవంత్ రెడ్డి తనదైన శైలిలో సక్సెస్ అయ్యారు. ఇద్దరూ మాటకారులే. కేసీఆర్ మంచి వ్యూహకర్త. రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయనేతగా గుర్తింపు పొందారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి దూకుడుకు, విశేష రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఎలా చెక్ పెడతారన్న చర్చ సాగుతోంది. అయితే రేవంత్ రెడ్డికి చెక్ పెట్టే విషయంలో కేసీఆర్ ఇలా వ్యూహత్మక మౌనం పాటిస్తూ వ్యూహకర్తగా తాను, పాత్రదారులుగా కేటీఆర్, హరీశ్ రావు ఉంటారా, లేక తానే స్వయంగా రాజకీయంగా రేవంత్‌ను ఎదుర్కొంటారా అన్నది వేచి చూడాలి. తెలంగాణలో అపార రాజకీయ అనుభవం ఉన్న విపక్షనేతగా కేసీఆర్ పాత్ర ఎలా ఉండనుందో అన్న ఉత్కంఠ నెలకొంది. అయితే ఇవన్నీ చూడాలంటే కేటీఆర్ చెప్పినట్లు జనవరి నెల వరకు ఆగాల్సిందే.

## రాములమ్మ... ఓ రాములమ్మా...

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేశారు విజయశాంతి. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా ఇప్పటివరకు సైలెంట్‌గానే ఉన్నారు. పొలిటికల్‌గా ఎక్కడా యాక్టివ్‌గా కనిపించడం లేదు రాములమ్మ. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సమయంలో కూడా విజయశాంతి ఎక్కడా కనిపించలేదు. అయితే రాములమ్మ రాజకీయాల్లోకి యాక్టివ్‌గా లేకపోవడానికి చాలా కారణాలున్నాయంటు న్నారు ఆమె సన్నిహితులు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని అగౌరవపర్చిందంటున్నారు. ఆమెకు తగిన గౌరవం ఇవ్వలేదన్న చర్చ జరుగుతోంది.అధికారంలోకి వచ్చాక తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం లభించకపోవడం వల్లే ఆమె సైలెంట్ అయిపోయారని చెబుతున్నారు. సోషల్ మీడియాలో మాత్రం అప్పుడప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పలు అంశాలపై తనదైన స్టైల్లో స్పందిస్తూ వస్తున్నారు రాములమ్మ.సరిగ్గా ఇదే సమయంలో విజయశాంతి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరడం ఆసక్తికరంగా మారింది. రెండు రోజుల క్రితం విజయశాంతి రాహుల్ గాంధీని కలిసేందుకు టైమ్ కోరినట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుండగా..ఇ న్నాళ్లు సైలెంట్‌గా ఉండి, ఇప్పుడు సడెన్‌గా విజయశాంతి రాహుల్ గాంధీని ఎందుకు కలవాలనుకుంటున్నారన్నది ఆసక్తికరంగా మారింది.రాములమ్మ మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నారా అన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది. లేదంటే ఏదైనా నామినేటెడ్ పదవిని ఆశిస్తున్నారా అని చర్చించుకుంటున్నారు నేతలు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కాదని నేరుగా ఢిల్లీలో రాహుల్ గాంధీని కలవాలనుకుంటున్న విజయశాంతి ఆంతర్యం ఏమై ఉంటుందన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొందట.స్థానికంగా సీఎం, పీసీసీ చీఫ్‌లను సంప్రదించకుండా రాహుల్ గాంధీని కలిసి విజయశాంతి ఏం చెప్పబోతున్నారు.? రాహుల్‌ను ఏం కోరబోతున్నారన్నది చర్చనీయాంశమవుతోంది. అంతేకాదు విజయశాంతికి రాహుల్ అపాయింట్ మెంట్ ఇస్తారా లేదా అన్నది కూడా కాంగ్రెస్ నేతల్లో ఆసక్తిరేపుతోంది. ఏడాది పాటు సైలెంట్‌గా ఉండి..ఇప్పుడు రాహుల్ గాంధీని కలవానుకోవడం వెనుక రాములమ్మ వ్యూహం ఏంటన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కడం లేదు. అయితే ఆమెకు రాహుల్ అపాయిం ట్‌మెంట్ ఇస్తారా.. ఇస్తే ఏయే అంశాలపై చర్చించబోతున్నారన్నది మాత్రం మరికొద్ది రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## గులాబీ జెండా లేకుండా కవిత...

రాజకీయాలు చేస్తున్నారు. జాగృతిలో ఉన్న నేతలే ఆమె వెంట ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆమె చేస్తున్నపోరాటంపై బీఆర్ఎస్ సైలెంట్ గా ఉంది. ఇదొక్కటే కాదు.. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కూడా బీఆర్ఎస్ నేతలు లేకుండానే వెళ్లి పరామర్శించి వచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టు అయిన తర్వాత దాదాపుగా ఐదు నెలలకుపైగా జైల్లో ఉన్నారు. తర్వాత బెయిల్ పై విడుదలయ్యారు. ఆ తర్వాత పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు. అనారోగ్యం కారణంగా వైద్యం చేయించుకున్నారు. అయితే హఠాత్తుగా అదానీ ఇష్యూ బయటకు వచ్చిన వెంటనే స్పందించారు. అదానీతో పూర్తిగా కాంగ్రెస్ కు లింక్ పెట్టి బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. బీజేపీని మోదీని విమర్శించడం లేదు. కానీ కవిత మాత్రం తన సైలెన్స్ ను బ్రేక్ చేసి మొదటి ట్వీట్ మోదీనే నిలదీశారు. అదానీపై ఆధారాలున్నా పట్టించుకోవడం లేదని తన లాంటి వారిని జైల్లో పెడతారా అని ప్రశ్నించారు. ఈ ట్వీట్ సంచలనం అయింది. మరో వైపు ఒకప్పుడు తెలంగాణ జాగృతిగా విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ తర్వాత భారత జాగృతిగా మారింది. ఎన్నికల్లో ఘోరపరాజయం ఎదురు కావడంతో జాగృతి కార్యకలాపాలు కూడా పూర్తిగా తగ్గిపోయాయి. కానీ ఇప్పుడు తెలంగాణ జాగృతి గానే తన సంస్థను తెరపైకి తెచ్చి పాత నేతలందర్నీ పిలిచి మళ్లీ సమావేశం నిర్వహించారు. ఇక వరుసగా రాజకీయ పోరాటాలు చేయనున్నారు. అయితే అవి రాజకీయం అనే భావన రాకుండా వివిధ వర్గాల కోసం అన్నట్లుగా రాజకీయాలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇందులో ఎక్కడా బీఆర్ఎస్ పాత్ర ఉండదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కవిత ఇలా సొంతంగా జాగృతి పేరుతో రాజకీయాలు చేయడంపై తెలంగాణ రాజకీయాల్లో విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఇదంతా వ్యూహాత్మకమేనని కొన్ని వర్గాలు బావిస్తున్నాయి. ప్రస్తుతం కేటీఆర్ పార్టీని నడిపిస్తున్నారు. కేసీఆర్ పూర్తిగా ఫామ్ హౌస్‌కు పరిమితయమ్యారు. ఆయన వచ్చే ఏడాది మళ్లీ యాక్టివ్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అప్పటికి మళ్లీ కవిత బీఆర్ఎస్ నేతగా రాజకీయాలు చేస్తారని అంటున్నారు. అయితే కేటీఆర్ తో కవితకు విబేధాలు ఉన్నాయని.. ఇద్దరి మధ్య ఆధిపత్య పోరాటం కారణంగానే కవిత తన సొంత రాజకీయాలు చేసుకుంటున్నారని అంటున్నారు. ఏది నిజమో భవిష్యత్ రాజకీయ పరిణామాలే స్పష్టం చేసే అవకాశం ఉంది.

# తెలంగాణకు మరో 3 ఎయిర్ పోర్టులు

**అక్షరవిజేత, హైదరాబాద్ :**

ప్రస్తుతం ఉన్న శంషాబాద్, బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లు కాకుండా.. మరో నాలుగు ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఇటీవల వరంగల్ విషయంలో క్లారిటీ వచ్చింది. మరో 3 ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.తెలంగాణలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే ప్రస్తుతం ప్రయాణికులకు అందుబాటులో ఉంది. హైదరాబాద్‌లో బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఉన్నా.. ప్రయాణికులకు అందుబాటులో లేదు. కేవలం ప్రముఖులు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణలో మరిన్ని విమానాశ్రయాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యామైన అంశాలు ఇలా ఉన్నాయి. 1.ఇటీవల జరిగిన వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వరంగల్, రామగుండం, కొత్తగూడెం, ఆదిలాబాద్‌లలో ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 2.ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు రానున్నాయి. కేంద్రంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా తెలుగు వ్యక్తి రామ్మోహన్ నాయుడు ఉండడంతో.. అనుమతుల విషయంలోనూ సానుకూల స్పందన వచ్చే అవకాశం ఉంది. 3.వరంగల్ మామునూరులో నిజాం కాలంలోనే వాయుదూత్ విమానాలు నడిచేవి. ఇక్కడ విమానాశ్రయం మూతపడి 32 ఏళ్లు కావొస్తోంది. దీనికి 696.14 ఎకరాల భూమి ఉంది. మరింత భూమి కావాలని ఏఏఐ.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను విడుదల చేస్తూ ఇటీవలే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 4.మొదటి దశలో మామునూరు విమానాశ్రయాన్ని చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ, ఎయిర్‌పోర్టు అభివృద్ధికి 8 నెలల గడువును లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 5.రాబోయే నాలుగేళ్లలో వరంగల్ తోపాటు.. రామగుండం, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెంలలో కూడా ఎయిర్‌పోర్ట్‌లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇప్పటికే సుమారు వెయ్యి ఎకరాల్లో ఇందుకు అడుగులు పడుతున్నాయి. మూడు మండలాల పరిధిలో భూసేకరణపై అధికారులు అంచనాకు వచ్చారు.

6.రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు త్వరలోనే అడ్డంకులు తొలిగే అవకాశాలు ఉన్నాయి. రామగుండం సమీపంలోని బసంత్‌నగర్‌లో గతంలోనే ఎయిర్‌పోర్టు ఉండేది. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో కొత్తది ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

7.అటు ఆదిలాబాద్‌లోనూ విమానాశ్రయం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. అక్కడ సుమారు 1600 ఎకరాల్లో భూమి సిద్ధంగా ఉంది. గతంలోనే ఈ విషయాన్ని ఆదిలాబాద్ జిల్లా నేతలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతాల్లో ఎయిర్‌పోర్ట్‌ల ఏర్పాటుకు సానుకూల స్పందన వస్తే.. అందుకు కావాల్సిన అన్నీ సమకూర్చుడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమాచారం.

# సమానత్వం రాజ్యాంగం అభిమతం

వివిధ శాఖల చీఫ్ సెక్రెటరీలు, సెక్రెటరీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని ఆమో దించిన రోజును మనం వేడుకగా జరుపుతు న్నామని చెప్పారు.. కాగా, ఓటుతో రాజ్యాం గాన్ని కాపాడుకోగలుగుతున్నామని, ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు.

**సమానత్వం రాజ్యాంగం అభిమతం**

మనం వినూత్న భావనతో ఆలోచించడం మానేశామని అన్నారు.. చాలా దశాబ్దాలుగా మనం ఆధారపడే వారుగానే ఆలోచించామన్నారు రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ పట్టుదలతో రాజ్యాంగం రచించుకున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు . మన రాజ్యాంగాన్ని చదివి భవిష్యత్తులో సవాళ్లను కూడా ఊహించి ప్రపంచ దేశాలు తమ రాజ్యాంగాన్ని రచించాయని ఆయన వెల్లడించారు. రాజ్యాంగ స్ఫూర్తితో సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని మనం నేర్చుకోవాలని ఏపీ సీఎం సూచించారు. అవకాశాల్లో సమానత్వాన్ని మనం కచ్చితంగా అనుసరించాలని కోరారు. .. ఎంత మంచి రాజ్యాంగం ఉన్నా అమలు చేసే వారు మంచి వారు కాకపోతే అది చెడుగా మారుతుందని. పేర్కొన్నారు.

**ఇక విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన**

విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి, ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, . పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తామని మంత్రి నారా లోకేష్ చెప్పారు ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 26 నవంబర్ 1949న వచ్చిందన్నారు.. రాజ్యాంగ రూపకర్తలను మనం స్మరించుకోవాలన్నారు.. ఈ సమావేశంలో హెూం సెక్రెటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరని, రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని కోరారు%ొ% పిల్లలకి పెద్దవాళ్ళకి కూడా రాజ్యాంగ ప్రతిని అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అభిప్రాయ పడ్డారు.

**పిల్లలే భవిష్యత్ వారదులు..**

పిల్లలే భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమేనని అన్నారు.. సమాన పనికి సమాన వేతనం, మహిళల పట్ల ప్రత్యేకత చూస్తే తెలుస్తుందన్నారు. రాసే వారు ఎలా రాసినా అమలు చేసే వారు సరిగా ఉండాలన్నారు.. సీఎస్ వీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ.. మనది అతిపెద్ద రచనా రాజ్యాంగం అని గుర్తుచేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, సమగ్ర పరిష్కారంగా పనిచేసేలా రాజ్యాంగ రచన జరగడం విశేషమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నడిపే విధానాలు ఇందులో ఉన్నాయన్నారు.. సున్నితమైన సునిశిత అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి అని వెల్లడించారు ..

# సమాజానికి రాజ్యంగం మూలస్థంబం

సమాజానికి రాజ్యంగం మూలస్థంబం లాంటిదన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో బీఎన్ రావు కీలక భూమిక పోషించారని తెలిపారు. మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా .. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లాంటి లక్ష్యాలను అందుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది వెల్లడించారు. గత కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు. మైథిలీ, సంస్కృత భాషల్లో కూడా రాజ్యాంగాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వేడుకల్లో పాల్గొన్నారు.

## మోడీ రాజ్యాంగాన్ని చదవలేదు

**అక్షరవిజేత, న్యూఢిల్లీ**

ప్రధాని కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మోడీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది




◆ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం బారత రాజ్యాంగము దినోత్సవం సందర్బంగా ఓటరు అవగాహన్ కార్యక్రమంలో బాగంగా పట్టణం లో ఎన్నె పల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 2కే రన్ ను అదనపు కలెక్టర్ సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో బాగంగా ఓటరు అవగానః కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని, అయుదాన్ని మన చేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఏం ఆర్ ఓ , బి ఎల్ ఓ ల దగ్గర, ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు , అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు.

జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కు పై అవగాహనా కలిపించుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్ , డి ఎస్ పిశ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు , వివిధ శాఖల ఉద్యోగులు , అన్ని కళాశాల ల , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 19 బాలికల కబడ్డీ పోటీలకు ఎంపిక

**అక్షరవిజేత,గాంధారి:**



68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలికల కబడ్డీ పోటీల్లో గాంధారి మండల్ గౌరారం కలన్ గ్రామానికి చెందిన పి.శృతి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలిపారు. కామారెడ్డి జిల్లా లోని జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ టీమ్ కి సెలక్ట్ కావడం జరిగింది. ఈనెల 24 నుంచి రంగారెడ్డి జిల్లా ఇంజాపూర్ లో జరిగిన పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించడం జరిగింది. పి శృతి పట్ల గ్రామంలోని ప్రజలు యువకులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## సిద్దిపేట పురపాలక సంఘులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో నేను రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రియాంబుల్ చదివించడం జరిగింది. భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్చా,సమానత్వం,హక్కులు,సామాజిక,ఆర్థిక బేధాలు,వివక్ష లేకుండా ప్రజలను దేశాంగ కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర అని 26 తారీకు11-నెల 1949 సంవత్సరం రోజున భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని కావున 2015 సంవత్సరం నుంచి మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు




◆ విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం
◆ సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలి



**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట సిటిజన్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు. విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. అవగాహన కల్పించిన.సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, షిటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సుధాకర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట**

పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ కలిసి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం నిధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు అయినందున భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ , సమానత్వము, సౌభాగృత్వాలను అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడింది నేటికీ 75 సంవత్సరాలు పూర్తయినందున జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపిఎస్. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట**

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృతత్వం ప్రామాణికంగా తీసుకుని భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఎంతో కష్టపడి శ్రమించి లిఖితపూర్వకంగా రాజ్యాంగాన్ని రచించాడు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అభివర్ణించారు. 395 ఆర్టికల్స్ , 8 షెడ్యూలు, 22 భాగాలుగా తయారైన రాజ్యాంగాన్ని నవంబర్ 26న ఆమోదించారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పంగబాబు, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, పట్టణ అధ్యక్షులు గోపాల ప్రసాద్ మరియు స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో పనుల జాతర

- చారకొండ,తురకలపల్లి అంగన్వాడీ కేంద్రాలకు భూమి పూజ
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అక్షరవిజేత,చారకొండ:**



అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమం చేపట్టింది,అందులో భాగంగానే మంగళవారం చారకొండ మండల కేంద్రంతోపాటు తురకలపల్లి గ్రామాలలో అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు,పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో పనుల జాతర మొదలైందని, నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కొనసాగుతుందని అన్నారు. పనుల జాతరలో ఉపాధి హామీ పథకం గ్రామీణ రహదారుల నిర్మాణం గ్రామపంచాయతీ,అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు వివిధ సంక్షేమ పథకాలకు భవన నిర్మాణాల పనులను ఈ కార్యక్రమంలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బాలరాం గౌడ్, మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి గ్యార మహేందర్,శేఖర్ గౌడ్,జైపాల్,జెసిబి వెంకటయ్య అధికారులు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్,ఎంపీ ఓ వెంకటేష్,పిఆర్ ఏఈ మౌనిక,అంగన్వాడి సూపర్వైజర్,మండల అధికారులు,మండల నాయకులు,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో గాంధారి మండల అయ్యప్ప స్వాముల మాల దారణ

**అక్షరవిజేత,గాంధారి:**



గాంధారి మండల గాంధారి గ్రామం లో అయ్యప్ప మాలధారణ గురుస్వామి చంద్రశేఖర్ శర్మ ఆద్వర్యం లో మాలధారణ 48 మంది స్వాముల అయ్యప్ప మాలధారణ వేయడం జరిగింది 41 రోజు ఎంతో నిష్ఠగా చేసే అయ్యప్ప మల స్వాములు మండల దీక్ష మరియు జ్యోతి దర్శనం వెళ్ళడం జరుగుతుంది మలదరణలో గురుస్వాములు గణేష్ పంతులు స్వామి అంజగౌడ్ స్వామి రవీందర్ గౌడ్ స్వామి జింగురు సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో ఉపాధి హామీ కూలికి సన్మానం

ఏపీవో లక్ష్మయ్య సిబ్బంది



అక్షరవిజేత,చారకొండ:

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పని పూర్తి చేసుకున్న కూలీని మంగళవారం చారకొండ మండలంలో ఏపీవో లక్ష్మయ్య సిబ్బందితో కలిసి సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా వంద రోజులు నైపుణ్యతతో పాటు,క్రమశిక్షణ పరంగా పనిచేసిన వారిని సన్మానించే జరుగుతుందని, కనుక మండల ప్రజలు ఉపాధి హామీ పనులకు ఎక్కువగా మొగ్గ చూపి పనులు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ అల్లాజి,ఎల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ రాధమ్మ కూలీలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే దేశం ముందుకు

**బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కొకట్ మాధవ రెడ్డి,**
**జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ దివస్  కార్యక్రమం నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, అంబేద్కర్ కృషి రాజ్యాంగ అమలుతో భారత ప్రజల ఉన్నతమైన హక్కులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు కేపీ రాజు, ధార్మిక సెల్ ఇంచార్జి, దిశా కమిటీ మెంబెర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, న్యాయవాది మనోహర్ రావు, ధారూర్ సోసైటీ వైస్ చైర్మన్ రాజు నాయక్, శివరాజ్, రాములు, ప్యాట శంకర్, మోహన్ రెడ్డి, అమర్, యాదగిరి, రఘు, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌జిఎఫ్ అండర్ 14 నేషనల్ లెవెల్ వాలీబాల్ టీమ్‌కు సెలెక్ట్ అయిన పి జయ హాసిని

అభినందించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,లి

అక్షర విజేత గజ్వేల్ :

ఎస్ జి ఎఫ్ అండర్ 14  వాలీబాల్ నేషనల్ లెవెల్ టీమ్కు సెలెక్ట్ అయిన గజ్వేల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్  కూతురు జయ హాసిని, మంగళవారం రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్  అభినందించి దేశస్థాయిలో కూడా వాలీబాల్ టీంలో మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం  మరియు పోలీస్ డిపార్ట్మెంట్ పేరును నిలబెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.

నేషనల్ లెవెల్ వాలీబాల్ గేమ్స్ఉత్తరప్రదేశ్ వారణాసిలో  డిసెంబర్ 10 నుండి 14 వరకు జరుగుతున్నాయి. పిల్లలు ఏ రంగంలో మక్కువ చూపితే  ఆ రంగంలో పిల్లలను ప్రోత్సహించాలని  తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీలు పురుషోత్తం రెడ్డి, మధు,రవీందర్, సంతోష్ కుమార్ కానిస్టేబుల్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి నామోస్మరణతో మారుమోగిన అయ్యప్ప ఆలయం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ పట్టణంలోని  అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు స్వామికి పండ్లు పూలు పాలు పెరుగుతో స్వామికి అభిషేకం నిర్వహించారు. స్వామికి ఇష్టమైన పీటతుల్లి ఆడిన అయ్యప్ప స్వాములు 18 మెట్లపై జ్యోతులు వెలిగించి అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



## కౌశిక్ రెడ్డివి సిగ్గులేని వ్యాఖ్యలు

**రైతులను అప్పుల పాలు చేసిందే బిఆర్ఎస్**
**దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారి రూ.2 లక్షల ఋణ మాఫీ చేసింది కాంగ్రెస్**
**యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కూల్ల యాకాంతం**

అక్షర విజేత వర్ధన్నపేట




కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అలాంటి పార్టీ రైతులకు ప్రేమ ఒలకబోయడం సిగ్గు చేటని యూత్ కాంగ్రెస్ నాయకుడు కూల్ల యాకాంతం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి పార్టీని వదిలి పక్క పార్టీల పంచన చేరి సిగ్గులేని మాటలు మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి చరిత్ర తెలుసుకుని మాట్లాడని హితవు పలికారు.మంగళవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పులు చేసిన మాట గుర్తు చేస్తే అదేదో తప్పైనట్లు చెప్తున్న కౌశిక్‌రెడ్డి రైతులకు ఏం చేయడానికి అప్పులు చేశారో చెప్పే దమ్ముందా..? అని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో రైతులు సబ్బండ వర్గాల ప్రజలు ఆశిర్వాదంతో అధికారంలోక వచ్చి ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఒకేసారి రూ. 2 లక్షల రూపాయల ఋణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని తుంగలో తొక్కి రైతులను అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు అదే ఋణమాఫీపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. లక్షలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఋణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తుండడంతో బీఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదని అందుకే పనికిరాని విమర్శలు చేస్తూ నవ్వుల పాలౌతున్నారని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో గాని తెలంగాణ ఏర్పాటు జరిగి గత 10 ఏండ్ల పాలనలో గాని రైతులకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రైతుల బాదలు తెలియని వారికి అప్పగించి రైతుల గోస పుచ్చుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును మార్చి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సామాన్య రైతులకు, రైతు కుటుంబానికి చెందిన వ్యక్తులకు మార్కెట్ కమిటి చైర్మన్‌లుగా ఎలాంటి పైరవీలకు తావులేకుండా అవకాశాలు ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీదని అన్నారు.

కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు పైగా నిధులను మింగి రైతులను, రాష్ట్రంను పీకల్లోతూ అప్పుల్లో ముంచి ఇపుడు రాష్ట్రంలో రైతులే లేనట్లు అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంటలే పండనట్లు చేస్తున్న కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు ఆయన ఆవగాహనలేమికి నిదర్శనమని అన్నారు. దేశ చరిత్రలోనే ఏనాడు లేని విధంగా రికార్డు స్థాయిలో పంటలు పండిరచిన తెలంగాణ రాష్ట్ర రైతులకు నేడు పంటలకు అవసరమైన నీటిని పగిలిపోయిన కాళేశ్వరం నుండి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన శ్రీరాం సాగర్, నాగర్జున సాగర్,ఎల్లంపల్లి ,నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల నుండే వచ్చాయని యాకాంతం దుయ్యబట్టారు. అంతేకాకుండా గత పదేల్లలో గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం నుండి కేవలం 90 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చినట్లు మీ ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయని దద్దమ్మ మాటలు మాట్లాడకుండా అవసరమైతే మీ పార్టీ అధినేతలను అడిగి తెలుసుకోని మాట్లాడాని యాకాంతం అన్నారు.

అధికారం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్న బీఆర్ఎస్ నేతలు మాట్లాడే ముందు గతంలో మీ ప్రభుత్వం రైతుల పట్ల చేసిన ఆకృత్యాలను గుర్తు చేసుకుని మాట్లాడితే బాగుంటుందని లేదంటే ప్రజల చేతిలో భవిష్యత్తులో ఎదురు దెబ్బలు తప్పని యాకాంతం హెచ్చరించారు.

## గండ్రాతి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



అక్షర విజేత వరంగల్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గండ్రాతి నాగరాజు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ,తాను అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ, 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గండ్రాతి నాగరాజు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.తదనంతరం అదే గ్రామానికి చెందిన గండ్రాతి కార్తీక్,దామెర శ్రీను లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,ఎం. రవి యాదవ్, చార్లెస్ నందకిషోర్,సారంగపాణి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షరవిజేత,చారకొండ:



ఇటీవల ఎర్రవల్లి గ్రామానికి చెందిన సూగూరి వెంకటమ్మ మరణించడం తో మంగళవారంకాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు,న్యాయవాది మల్లేపల్లి జగన్ వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలుపుతూమృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని పార్టీ పరంగా అనుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కొండల్, జమ్ముల నాగేష్,ఎండి హుస్సేన్,ఎస్ రాజు,దేవేందర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అక్షరవిజేత,దేవరకొండ



మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు కన్వీనర్ బోయిన చంద్రమౌళి ఆధ్వర్యంలో బహుజన మేధావి మాల మహానాడు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏకుల రాజారావు దేవరకొండ బస్టాండ్ సెంటర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన బహుజన మేధావి ప్రజా గొంతుక అంబేద్కర్ వాది డాక్టర్ ఏకుల రాజారావు మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ పీఠికలో భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక న్యాయాన్ని  రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సిద్ధాంతం సమ సమాజస్థాపన ఏ లక్ష్యంగా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆ దిశగా అందరూ ప్రయాణం చేస్తూ సమాజాన్ని ఈ దేశాన్ని కాపాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్ మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కన్వీనర్ బోయి నీ చంద్రమౌళి దేవరకొండ మండల కో కన్వీనర్ చెన్నయ్య అడ్వకేట్ సురేష్ చేపూరి మురళి తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

**- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షరవిజేత,మానకొండూర్:**

గ్రామాల్లో అభివృద్ధి మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు మంగళవారం తిమ్మాపూర్ మహాత్మాజ్యోతీరావు పూలే మోడల్ స్కూల్ లో గ్రామీణ రహదారుల నిర్మాణం (సీఆర్ఆర్) నిధులు 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మహాత్మానగర్ ఉపాధిహామీ పథకం కింద రూ 22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు ఈ నిధులతో పంచాయతీ భవనాలు అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు మూత్రశాలల నిర్మాణం రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు వీలుగా రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు ఆయా అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల గ్రామాలు పల్లెల రూపురేఖలు మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు ఉపాధి హామీ పథకం పనులతో అటు పల్లెల అభివృద్ధి చెందడమే కాకుండా ఇటు వలసల నివారణ జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ చంద్రశేఖర్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మంజులాభార్గవి మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ ఎంపీవో సురేందర్ పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి గంకిడి లక్ష్మారెడ్డి పోలు రాము నగునూరు శ్రీనివాస్ గవ్వల రాజేందర్ రెడ్డి గవ్వల రవీందర్ రెడ్డి గూడ కమలాకర్ దుర్గా ప్రసాద్ మధుకర్ రెడ్డి సమద్ పోలు రమేశ్ ఆసిక్ పాషా మాచర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం గురుంచి ప్రాతోక్కరు తెలుసుకోవాలి

**సివిల్ జడ్జ్ బి. ప్రియాంక**




**అక్షర విజేత గజ్వేల్ :**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి ప్రియాంక రాజ్యాంగం గురుంచి ప్రాతోక్కరు తెలుసుకోవాలని అన్నారు. జగదేవపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, బింగి భాస్కర్ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి ప్రియాంక మాట్లాడుతూ సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం ఎందరో స్వాతంత్ర్యసమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్గా అవతరించింది ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి

అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం దీనికి కారణం... దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్లాంటిదే ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది.జనవరి 26, 1950 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. నవంబర్ 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం అన్నారు.బాలలు బాల్యవివాహల గురుంచి, బాలకర్మిక చట్టాల గురుంచి పోకసో అక్ట్ సైబర్ నేరాల గురుంచి అవగాహణ కలిగి ఉండాలన్నారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధవా రెడ్డి అధ్యక్షత విహించగా ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఏఎస్ఐ వెంకటరమణ రెడ్డి జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు,న్యాయవాదులు బింగి భాస్కర్ మరియు న్యాయవాదులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబంది నర్సింహా చారి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**అక్షరవిజేత,దేవరకొండ**



మాల్ ప్రాంతంలో, మాల్ నుండి మర్రిగూడ పోయే రోడ్డులో గోడుకొండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షట్టర్ నెంబర్ 8 ముందు ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు అతడు గత ఆరు నెలలుగా మార్కెట్ యార్డ్ యొక్క ఏరియాలో చిత్తు కాగితాలు ఇతర వస్తువులను ఏరుకుంటూ భిక్షాటన చేస్తూ జీవిస్తూ, నిన్నటి రోజు అనారోగ్యంతో చనిపోయినట్లుగా గుర్తించారు అతను వయసు సుమారు 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఉండును. బ్లూ కలర్ జీన్స్ బ్లూ కలర్ చెక్స్ కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నారు శ్రీపాద వేణు కుమార్, కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడుకొండ్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది మరణించిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిసిన యెడల, చింతపల్లి పోలీసు వారిని సంప్రదించాల్సిందిగా కోరారు.

# మండల స్థాయి వ్యాసరచన పోటీలు.

**అక్షర విజేత,బచ్చన్నపేట :**



మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్స సందర్భంగా 9,10 తరగతుల విద్యార్థులకు పునరుత్పాదక వనరులు అనే అంశంలో వ్యాస రచన పోటీలను డిప్యూటీ తాసిల్దార్ ఫణి కిషోర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూవిద్యార్థులు పాఠశాలల నుండి వివిధ పోటీల్లో పాల్గొనిమానసికంగాఎదగాలని పేర్కొన్నారు.విద్యార్థులలోవివిధ నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. గెలుపోటములు సహజమని, ఓటమి మెట్టుగా ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓవెంకట్ రెడ్డిమరియు వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



**అక్షర విజేత,బచ్చనపేట :**

బచ్చన్నపేట మండలంలోని బోనకులూరుగ్రామంలో గ్రామీణ జాతీయ పథకంలో భాగంగా సీసీ రోడ్డు ప్రారంభం మించిన జనగామ ఎమ్మెల్యేపల్లా రాజేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనకులూరు గ్రామం మండల కేంద్రానికి చివరిగా ఉండడం రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పంచాయతి రాజ్ మరియు పీఎంఆర్వై పథకంలో బోనకలూరు గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ చేయాలని అధికారులు ఆదేశించారు. తమ సొంత హాస్పిటల్ నీలిమలో ఉచిత వైద్యం ఏ విధంగా ఉన్నది మరియు గ్రామస్తులకి జబ్బులు వస్తేమీరు వైద్యం చేయించుకుంటున్నారా అని తెలుసుకున్నారు. గ్రామంలోని మహిళలు తమల తమ వీధి గుండా సీసీ రోడ్లు నిర్మించాలని మరియు వర్షాకాలంలో వీధులు మొత్తం జలమయం అవుతున్నాయని, తమ గ్రామం గుండా బీటీ రోడ్ మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత,మండలసర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగంసతీష్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ రెడ్డి,బావండ్ల కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ ఐల్ మల్లయ్య, బోదాసు శ్రీనివాస్,మీసా శ్రీనివాస్, చిక్కుడు రవీందర్, రాజు,హరి ప్రసాద్, భాస్కర్, దయ్యాల కనకయ్య,రాపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలి

సిఐటియు లో చేరిన మర్కూక్ మండల ఆశా వర్కర్లు



**అక్షర విజేత గజ్వేల్ :**

ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మర్కూక్ మండలం కేంద్రంలో ఆశా వర్కర్లు సి ఐ టి యు యూనియన్ లో చేరిన ఆశ వర్కర్లకు సభ్యత్వం ఇచ్చి అనంతరం సిఐటి జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. సిఐటియు లో చేరిన ఆశా వర్కర్లు పొట్టోళ్ల భాగ్య ఎర్రవల్లి, పెద్ది లక్ష్మి నరసన్నపేట, కొరివి నవనీత శివారు వెంకటాపూర్ సిఐటియు లో ఆహ్వానించి వారికి సభ్యత్వం తీసుకున్నారు. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొట్టోల్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం

**- ఇంకుడు గుంతల పని ప్రారంభించిన గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో అబ్జాలుద్దీన్**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా పాలన,ప్రజా విజయోత్సవాలు మరియు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో అబ్జాలుద్దీన్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఇంకుడు గుంతల పనులు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది.కాలనీలో డ్రైనేజీ సమస్య ఉండటంతో ప్రత్యామ్నాయంగా ఇంకుడు గుంతలు చేయడం జరిగింది.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసినటువంటి ఉత్తమ కార్మికులను ఘనంగా సత్కరించిన ప్రత్యేక అధికారి మర్కూక్ మండల ఎంపీడీవో అబ్జాలుద్దీన్ ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్,టి ఎ కర్ణాకర్ రెడ్డి,సోమ వెంకటేశం,ఎ.బాల్ నర్సు,డి. కరుణాకర్,గ్రామపంచాయతీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ఆవుల కాడి పరశు రాములు,గీసు మల్లేశం,మొండి రమేష్,సంఘ నవీన్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజ్,మాజీ ఎంపిటిసి తుమ్మ కృష్ణ, మంగళి లక్ష్మయ్య గోదాబాబు,మొండి రమేష్ ,కమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కొరకు వినతి

**అక్షర విజేత, నందిపేట్ :**



తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్టములో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ మంజూరు చేశారు వారికి నందిపేట్ మండల్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు .ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరు అయినటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని నందిపేట్ మండల్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయకుమార్ రెడ్డికి నందిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది .నందిపేట్ లో స్కూల్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులకు మండల్ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది కావున మా మండల్ ప్రజల అభ్యర్థనను మన్నించి స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రం మురళి,మచ్చర్ల చిన్న సాయిలు,సాంబరు నారాయణ, మచ్చర్ల సాగర్, ఎర్రం నడిపి ముత్యం, కొండాపురం నర్సయ్య,చింత కిసాన్, ఏశాల పెద్ద చిన్నయ్య, తాటికాయల సుభాష్, ఎడ్డీగారి నిఖిల్, కాల రమేష్,ఆర్మూర్ కర్ణం గంగారాంతదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**అక్షరవిజేత, దేవరకొండ**

చందంపేట మండల పరిధిలోని కాట్రావత్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో హాజరై,సీసీ రోడ్డు పనులను పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు



ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీలు పార్వతి చందు నాయక్,గోవింద్ యాదవ్, ముత్యాల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ బుచ్చి లచ్చిరాం నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,సీనియర్ నాయకులు భరత్ కుమార్,బైరెడ్డి కొండల్ రెడ్డి,గడ్డం వెంకటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు కాట్రావత్ రాములు నాయక్, కాట్రావత్ రవి నాయక్, పి ఆర్ ఏ ఈ రాజు, ఎంపిడిఓ లక్ష్మీ, ఏపీవో వరలక్ష్మీ, టి ఏ అబ్బుల, గ్రామ నాయకులు బాలు నాయక్,చంద్య,శ్రీను నాయక్, బొడ్క నాయక్,హర్య నాయక్,యువ నాయకులు కొండ్ర సుజీత్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట**

కమిషనర్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు.గర్ల్స్, ఉమెన్ మిస్సింగ్ కేసులలో దరఖాస్తు రాగానే వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి, వెంటనే ట్రేస్ ఔట్ చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసులలో ఎలాంటి అలసత్వం వహించవద్దు.సి ఈ ఐ ఆర్ లో ట్రేస్ అవుట్ అయినా మొబైల్ ఫోన్లను వెంటనే రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించాలని సూచించారు.డిసెంబర్ 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ లో లిస్ట్ అవుట్ చేసిన కేసులన్నీ డిస్పోజల్ చేయాలని సూచించారు. మీసేవ నుండి వచ్చిన అప్లికేషన్లను సరైన సమయంలో డిస్పోజల్ చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాపులపై నిఘా పెట్టి కేసులు నమోదు చేసి, మళ్లీ బెల్ట్ షాపులు నిర్వహించకుండా సంబంధిత వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.యంఓ అపెండర్స్, సస్పెక్ట్స్, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు.నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి. రాత్రి సమయాల్లో రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలి. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు.

పోలీస్ స్టేషన్లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి,పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అభయ యాప్,సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిద్దిపేట ఏసిపి మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపి సతీష్, సిసిఎస్ ఏసిపి యాదగిరి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సైబర్ క్రైమ్ ఎసిపి శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, ఇన్స్పెక్టర్లు/సీఐలు/ఎస్ఐలు పాల్గొన్నారు.



# ప్రజలు భాగస్వాములైనప్పుడే ప్రగతి పరుగులు పెడుతుంది



- గుండ్లపల్లిలో పంచాయతీ భవనానికి భూమిపూజ
- ఎమ్మెల్యే కోరిక మేరకు 2 గుంటలు భూదానం

**ఉదారతను చాటుకున్న వంగల నర్సింహారెడ్డి**

**అక్షరవిజేత,మానకొండూర్:**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన వంగల నర్సింహారెడ్డి అనే రైతు గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల స్థలాన్ని దానం చేసి అతని ఉదారతను చాటుకున్నారు ఆ స్థలంలో రూ 20 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిదులతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు మంగళవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం అన్వేషించినప్పుడు వంగల నర్సింహారెడ్డి కుటుంబానికి చెందిన స్థలం అనువుగా అనిపించిందన్నారు అందుకే పంచాయతీ కోసం స్థలం కావాలని కోరినప్పుడు ఏమాత్రం ఆలోచించకుండా వంగల నర్సింహారెడ్డి 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటుకున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆయనను అభినందించారు గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములైనప్పుడే ప్రగతి పరుగులు పెడుతుందన్నారు

**- చొక్కారావుపల్లెలో:**

చొక్కారావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల రూపాయల నిధులతో టాయిలెట్లు మరుగుదొడ్లు కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నియోజవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు

ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ నరేందర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గన్నేరువరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి అనిల్ శ్రీధర్ రెడ్డి కాల్వ కొమురయ్య శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజ హితం కోసం పని చేయాలి

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షరవిజేత,మానకొండూర్:**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసిన పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రాజ్యాంగం లోని మౌలికమైన మార్గదర్శక సూత్రాలను పాటించాల్సిన అవసరాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు అందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వపు విలువలను కొనసాగిస్తూనే పౌరులుగా మన హక్కులు కాపాడుకుంటూ బాధ్యతలను నిర్వర్తించేందుకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిన పూనాల్సి అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు రాజ్యాంగం స్ఫూర్తితో ప్రజాస్వామ్య ఆదర్శాలను ప్రతిబింబిస్తూనే సమాజ హితం కోసం పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల లక్ష్మణ్ కాల్వ మల్లేశం నేరెళ్ల జంపయ్య కొమురయ్య లక్ష్మణ్ ఉప్పులేటి రాజు చిరంజీవి ఆసిక్ పాషా బోయిన కృష్ణబాబు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**అక్షరవిజేత,చారకొండ:**

చారకొండ మండలం శిరసనగండ్ల గ్రామం అయోధ్య నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శిరుసనగండ్ల,రామచంద్రాపురం,అగ్రహారంతండ,గైరాన్ తండ,శాంతిగూడెం గ్రామాల్లో బుధవారం రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం జరుగుతుందని ఏఈ జానకీరామ్,లైన్ మెన్ వెంకటయ్య తెలిపారు.గ్రామాల్లో పాత వైర్ లైన్ మార్చి కొత్త లైన్ వేయడం కొరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కనుక సబ్ షన్ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అక్షర విజేత వార్తకు స్పందించి సమస్యను పరిష్కారం చేసిన ప్రత్యేక అధికారులు

**శివార్ వెంకటాపూర్ గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులు**



**అక్షర విజేత గజ్వేల్**

అక్షర విజేత ఎఫెక్ట్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో కాలనీవాసులు గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని అక్షర విజేత తెలుగు దినపత్రికలో వార్త రాగ ఈ వార్త కథనానికి ప్రత్యేక అధికారి డేబోర రాణి,గ్రామ సెక్రెటరీ నవ్య వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు.అనంతరం గ్రామ ప్రత్యేక అధికారి డేబోర రాణి మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.గ్రామపంచాయతీ నిధుల కొరతతో పనులలో ఆలస్యం జరుగుతుందని,గ్రామంలో డ్రైనేజీ ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వార్తకు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించినందుకు గ్రామస్తులు ప్రత్యేక అధికారి డేబోర రాణీ,గ్రామ సెక్రెటరీ నవ్య కి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## క్రీడాకారులను అభినందించిన బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :**



ఇషా గ్రామోత్సవం వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా స్థాయిలో మర్కూక్ టీమ్ నాలుగవ స్థానంలో వచ్చిన సందర్భంగా వాలీబాల్ ప్లేయర్స్ ను మంగళవారం రోజు బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా ఆటలు ఆడి రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.అటలో పాల్గొన్న వారు కె.సంతోష్ రంగ కర్ణాకర్,కె.నవీన్,బి.శివ, బి.వంశీ,అభి,నవీన్,బబ్లు, భాస్కర్ పి. ప్రవీణ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా చిగురుమామిడిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత:చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేకల అందే పరుశరాములు ఆధ్వర్యం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూభారత రాజ్యాంగ పరిరక్షణ కోసం తాను ప్రాణ త్యాగానికి కూడా సిద్ధమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారనీ.భారత రాజ్యాంగం బుక్ ని చూపిస్తే దేశ ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ పైన తన చేతిలో రెడ్ బుక్ ఉండటాన్ని అర్బన్ నక్సలిజం అంటూ బీజేపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు.రాజ్యాంగం భారతదేశ ఆత్మ అనే విషయాన్ని మోదీ గ్రహించాలని సూచించారు.భారతదేశ ప్రజలు ,భారతదేశాన్ని ఒక సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దేశ పౌరులందరికీ భద్రత కల్పించడానికి న్యాయం, సామాజిక,ఆర్థిక రాజకీయ ఆలోచన,వ్యక్తీకరణ, నమ్మకం,విశ్వాసం, ఆరాధన యొక్క స్వేచ్ఛ హోదాను రాజ్యాంగంలో పొందుపరిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే పరుశు రాము,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, పూదరి వేణుగోపాల్, బొయిని వంశీకృష్ణ,జిల్లెల్ల రమేష్ శ్రీమూర్తి రమేష్,వంగ కనకయ్య,సుద్దాల ప్రవీణ్ , మిట్టపల్లి ఆదర్శ్, గాజపక సునీల్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# ఒక్కరోజులోనే ఖాతాల్లో నగదు జమా పౌరసరఫరాల అధికారి





**అక్షరవిజేత మామడ:**

మండలం లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఎస్ఒ కిరణ్ కుమార్ రైతులతోనూ,వరిధాన్యం కొనుగోలు కేంద్రంనిర్వాహకులతో మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే ట్యాబ్ లపై పోర్టల్లో ఆన్లైన్ లో నమోదు చేసి నిర్ణీత సమయం లో వాహనాల్లో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని ఈ ప్రక్రియ వేగవంతం గా వుండాలని అన్నారు.ఈ ప్రక్రియ లో సెంటరు నిర్వాహకులు మరింత చురుగ్గా వ్యవహరిస్తే రైతులు ధాన్యం అమ్మిన ఒక్కరోజు వ్యవధి లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భం గా అక్కడున్న రైతులు ఆయనతో మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సక్రమంగా వుంచడం వలన తాము అమ్మిన ధాన్యానికి సకాలం లో తమ అకౌంట్ ల లో నగదు జమ అవుతుందని,నాణ్యత ప్రమాణాలు పాటించి అమ్మిన సన్న రకం వరికి బోనస్ కూడా అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోలు చేసిన ప్రక్రియ నుండి మిల్లు లో ధాన్యం బస్తాలు దింపే వరకు ప్రతిదీ కూడ ఆన్లైన్ లో నమోదు అయ్యిదానిని లోడ్ అయిన సమయం నుండి దిగుమతి చేసే వరకు నిశితంగా పరిశీలించడం జరుగుతుంది.ఎక్కడ కూడా జాప్యం జరగకుండా ప్రతిదీ చూడటం జరుగుతుంది

లోడ్ అయిన సమయం నుండి గుమతి సమయం వరకు జాప్యం లేకుండా చూస్తున్నామనీ వివరించారు.అదేవిధంగా మండలం లోని పలు రైస్ మిల్లులను కూడా తనిఖీ చేయడం జరిగింది.ఆయన వెంట నాయబ్ తాసిల్దార్ రంజిత్ మరియు సిబ్బంది వున్నారు.

# చొప్పదండి నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తా



## శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

చొప్పదండి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని చాకుంట గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి భూమి పూజ చేశారు అనంతరం ఆయన సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపీడీవో , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**– రాఘవపూర్ గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**అక్షరవిజేత,మానకొండూర్:**

మానకొండూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద 20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు రైతుల సంక్షేమం మహిళల సాధికారత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తవుతున్న తరుణంలో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన-శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్ గసికంటి సంపత్ మీస సత్యనారాయణ కోంఢ్ర సురేష్ కనుకం అశోక్ కొత్తకొండ శంకర్ ఇర్ఫాన్ రామిడి తిరుపతి బందెల మహేందర్ చలిగంటి సంపత్ కనుకం కుమార్ రామగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అక్షర విజేత మోమిన్ పేట్**

లిమండల పరిధిలోని బాల్రెడ్డి గూడ గ్రామపంచాయతీలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది 1947 ఆగస్టు 15 నా మన ఇండియాకు స్వాతంత్రం వచ్చిన సంగతి తెలిసిందేస్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.ఈ సందర్భంగా భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా.. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏటా నవంబరు 26న రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అధికారులు



**అక్షర విజేత గజ్వేల్ :**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీడీవో అబ్జాలుద్దీన్ ఎమ్మార్వో ఆరిఫా సందర్శించారు. పాఠశాలలో ఉన్న సమస్యలు,మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి వంటగది భోజనశాల స్టోర్ రూమ్ ను పరిశీలించారు. త్రాగునీటి నీ పరిశీలించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట సిబ్బందిని మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ఎంపీడీవో అబ్జాలుద్దీన్, ఆరిఫా మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి సన్మానం

**అక్షరవిజేత మామడ:**



మండలంలోని జైరాం తండా పంచాయతీ కార్యదర్శిగా మూడు సంవత్సరాల ఆరునెలలుగా పనిచేసిన బాలే.అభిలాష్ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో పెంబి మండలం బూరుగుపల్లి పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించారు. కాగా మంగళవారం జైరాం తండా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.మాజీ ఎంపీపీ అమృత జై సింగ్,మాజీ సర్పంచ్ జ్యోతి కైలాష్, నాయకులు గోపాల్ నాయక్, దేశ్య నాయక్, ఉపాధ్యాయులు పోశెట్టి, కవిత, సుజాత, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.ఆరిఫా మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత వర్ధన్నపేట**

ఇల్లంద గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజ్యాంగ చిత్రపటానికి,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం కల్పించిన హక్కులు,భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి,మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల యాకయ్య, ఏరుకొండ వేణుగోపాల్ రావు,కంజర్ల రవి,టెంపుల్ చైర్మన్ పెద్ది రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి,తాంఢ్ర సంపత్,అందే కృష్ణమూర్తి,రాజు యాదవ్,పొన్నాల నాగరాజు,తాంఢ్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టు కాలువ మరమ్మత్తులు, పశువుల కొట్టం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**అక్షర విజేత ఐనవోలు**



ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామ సమీపంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా మంగళవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద సుమారు 1లక్ష 50వేల రూపాయల నిధులతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కట్టు కాలువ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహనీయుల సేవలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం అదే గ్రామ సమీపంలోని సుమారు 1లక్ష రూపాయలతో పశువుల కొట్టంకి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మెట మహేష్,రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏండ్లల్లో చేయలేనిది...
# 10 నెలల్లో కాంగ్రెస్ పాలనలో చేసి చూపించాం..

**కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జివినయ్ కుమార్ రెడ్డి వెల్లడి...**



**అక్షర విజేత మోర్తాడ్ :**

గత ప్రభుత్వం 10ఏండ్లల్లో చేయలేని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిని తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే చేసి చూపిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పివిఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని వ్యాఖ్యానించారు. రుణమాఫీ మొదలుకొని రైతు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ డబ్బులు 30 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసి రైతే రాజు అన్న మాటను నిజం చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుకొని వంట గ్యాస్ 500 రూపాయలకె వచ్చేటట్లు సబ్సిడీ అందజేస్తున్నామని, నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చూస్తున్నామని అన్నారు. ఇంకా కొన్నిచోట్ల రైతు రుణమాఫీకి సంబంధించిన తప్పిదాలను సరిచేస్తూ త్వరలోనే వారి ఖాతాలో రుణమాఫీ డబ్బులు వచ్చేటట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అధికారులతో సమీక్ష సమావేశాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు జరిగే ప్రజా పాలన విజయోత్సవాలను ఊరు, వాడ ఘనంగా నిర్వహించేటట్లు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 4లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేసినట్లు చెప్పారు.

**నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరి**

ఆర్మూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లికృష్ణారావుకు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని, తనవంతుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ అనారోగ్య కారణాలతో ఉన్నవారికి ఎల్ఓసి, సీఎం సహాయనిధి నిధులను మంజూరు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలు జరగకుండా చూస్తున్నామని, ఒకవేళ తన పేరును ఎక్కడైనా తప్పుగా వాడుకొని తన బంధువులు కానీ సన్నిహితులు కానీ పార్టీ నాయకులు ఎవరైనా ఉపేక్షించబోనని హెచ్చరించారు. తప్పును ప్రోత్సహించనని తప్పు చేసే వారిపై చర్యలు తప్పవని ఆయన చెప్పారు. ఇప్పటివరకు పేర్కిట్ జాతీయ రహదారి 63 పక్కన ఉన్న 9 గుంటల ప్రభుత్వ స్థలంతో పాటు కోటార్మూర్ 202 సర్వే నంబర్ లోని ఒక ఎకరం 7 గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని బోర్డులు ఏర్పాటు చేశామని, అలాగే జర్నలిస్టు కాలనీ సర్వేనెంబర్ 401/66 లో ఉన్న ప్రభుత్వ భూమిని కూడా గుర్తించి స్వాధీనం చేసుకుంటామని, అతి త్వరలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని పునరుద్ఘాటించారు.

**. . . ఎమ్మెల్యే సొంత డబ్బా కొట్టుకోవడం మాని కేంద్ర నిధులు తేవాలి**

ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సొంత డబ్బా కొట్టుకోవడం మానుకోవాలని ఆయన సూచించారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా తనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారని గుర్తు చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం తాను సీఎంతో పాటు మంత్రులను కలిసానని, కానీ తన మూలాన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనట్లు ఎమ్మెల్యే సొంత డబ్బా కొట్టుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. అవసరమైతే కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ నుండి స్థానిక నిజామాబాద్ ఎంపీ నిధుల్లోంచి ఆర్మూర్లో ఉన్న చాలా గ్రామాలలో రోడ్డు వసతులు సరిగా లేవని నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొరావాలని, కేంద్రీయ విద్యాలయాన్ని ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరు చేయించాలని హితోపలికారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు నియోజకవర్గంలో తన సొంత నిధుల నుండి ఒక్కొక్క గ్రామానికి 10 ఇళ్ల చొప్పున ఇండ్లు నిర్మించి ఇస్తానన్న మాట ఎటు పోయిందని, ఒక రూపాయి వైద్యం ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

**. . . జిల్లా బిఆర్ఎస్ అధ్యక్ష పదవి కూడా త్వరలో ఖాళీ**

నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్ష పదవి నుండి త్వరలోనే మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అవుట్ అవుతారని ఆయన వ్యంగంగా చమత్కరించారు. ఆర్మూర్ నియోజకవర్గం నుండి ఎలాగో ప్రజలు ఆయనను సాగనంపారని, త్వరలో కూడా పార్టీ జిల్లా అధ్యక్ష పదవి నుండి కూడా సాగణంపుతారని చమత్కరించారు. నియోజకవర్గంలో వేల ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములు గడిచిన 10 సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే హయాంలో కనుమరుగైపోయాయని, ఇప్పుడు కనీసం 50 ఎకరాలు కూడా ప్రభుత్వ భూమి వెతికిన కనబడడం లేదని అన్నారు. ప్రెస్ మీట్ లు పెట్టి అవాక్కులు చవాక్కులు పేల్చే మాజీ ఎమ్మెల్యే 10 సంవత్సరాలు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని, కనీసం ఆయన పక్కన తిరిగేవారు కూడా ఎవరు బాగుపడ్డ దాఖలాలు లేవని అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 7 మందికి రూ.12,500/-వేల జరిమానా

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 07 మందికి ? 12,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# 75వ వార్షికోత్సవ వేడుకలు...

**అక్షర విజేత మోర్తాడ్ :**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేటికీ 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా, నేషనల్ కాన్స్టిట్యూషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగిందని, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప చారిత్రక గల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. రాచరిక పరిపాలనను, అంటరానితనాన్ని, అంతమొందించినటువంటి ఏకైక వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ యొక్క రాజ్యాంగం ద్వారా వార్డు మెంబర్ నుండి, ముఖ్యమంత్రి వరకు ఆయన పెట్టినటువంటి బిక్షనే అని అబ్బగోని అశోక్ గౌడ్ తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అందించిన ఫలాలు కేవలం కొంతమంది పెత్తందారులకు మాత్రమే అందుతున్నాయన్నారు. గ్రామీణ స్థాయిలలో ఇంకా వీడీసీల,పెత్తందారుల ఆకృత్యాలు, రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేయడం పట్ల నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలిపారు. ఒక ఉద్యోగం గానీ,ఒక రాజకీయ పదవి గాని పొందాలంటే దానికి చట్టబద్ధమైనటువంటి పరంగా నియమించాలని, రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని అశోక్ గౌడ్ తెలియజేశారు. రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి ఇష్టారాజ్యంగా కొత్త జీవోలు తీసుకొని వచ్చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పు రాజేందర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుందాపురం సుభాష్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజాంబాద్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముత్తన్న, జక్రం పల్లి మండల ప్రధాన కార్యదర్శి కొప్పు మధు, తదితరులు బీసీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- పల్లె ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే ఉపాధి హామీ పథకం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**అక్షర విజేత వర్ధన్నపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండలంలోని బండౌతపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే కట్టు కాలువ పనులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తికి ఉపాధి కలగాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరికి 100రోజుల పని కల్పించారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్నారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బండౌతపురం గ్రామంలోని కట్టు కాలువ పనులకు సుమారు 16.50 లక్షల నిధులు ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలచే ఎంపీడీఓ రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎంపీడీఓ వెంకటరమణ, స్పెషల్ ఆఫీసర్ వినాయేందర్ రెడ్డి,ఏఈ పీఆర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,రాయపురం సాంబయ్య, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మరుపట్ల సాయి,బండారి సతీష్, అక్బర్,నాంపల్లి రవిందర్,తీగల సునీత,గుజ్జ రవిందర్ రెడ్డి,ఏపీఒ,టీ ఏ,పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



**అక్షర విజేత , బాల్కొండ :**

బాల్కొండ నియోజకవర్గం లోని ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గ్రామానికి చెందిన జోగులింబన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అదే గ్రామానికి చెందిన గాజుల సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైడ్ పోలీస్ డి ఐ జీ నుండి కాపాడండి

**అక్షర విజేత కృష్ణ**



కృష్ణ మండల కేంద్రంలో భూములు కోల్పోయిన రైతులపై దౌర్జన్యం ప్రదర్శించిన ఎస్సై ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్ గౌడ్ మజ్జిగ సురేష్ ఆర్ వెంకటేష్ లు మంగళవారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో వారు తెలిపారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండగా 1988 సంవత్సరంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అసైన్మెంట్ కమిటీ ద్వారా కృష్ణ మండలం పరిధిలోని మురహరదొడ్డి గ్రామ శివారులో 10 ఎకరాల 12 గుంటల భూమిని ప్రభుత్వం తిమ్మక్క, చిట్టి శాంతప్ప, బసవరాజ్, ముగ్గురికి 7 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది దీంతో కుటుంబాలు సేద్యం చేసుకుంటూ జీవనోపాధి చేస్తూ గ్రామస్తులు పొట్టకూటి కోసం ముంబైకి వలస వెళ్లడంతో ఇదే అదునుగా భావించి మాజీ డి ఐ జి లక్ష్మీనారాయణ మధ్యవర్తుల పేర్లు మీద ఆక్రమణ పట్టా చేసుకొని సేద్యం చేసుకున్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సమగ్ర భూ సర్వే ధరణి ద్వారా స్థానికులకు తమ భూములు ఉన్నట్టుగా గుర్తించి రెవెన్యూ ద్వారా పత్రాలను స్వాధీనం చేసుకుని భూమిని కుటుంబ సభ్యులు సిద్ధం చేసుకునేందుకు ఎం ఆర్ ఓ కార్యాలయం కు వెళ్లి చూడగా పట్టా మార్పిడి జరిగింది. స్థానికంగా ఉన్న ఎస్సై మాజీ డిఐజి లక్ష్మీనారాయణ పోలీసులను ఉసిగొలిపి రైతులపై దాడులు కేసులు నమోదు చేయడమే కాకుండా అర్ధరాత్రి పూట భూములు కోల్పోయిన రైతులకు బేరాలు కుదుర్చుకోవాలని ఫోన్లు చేస్తూ బెదిరిస్తున్నారు ఎస్సై పై మరియు మాజీ డీఐజీ లక్ష్మీనారాయణపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలకు ప్రజావాణిలో గుడేబల్లూరు గ్రామానికి చెందిన భూములు కోల్పోయిన రైతులు ఫిర్యాదు చేయగా వాటి పై స్పందించిన జిల్లా ఎస్పీ, డిఎస్పి ని సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశాల చేశారు ఈ మేరకు మంగళవారం సాయంత్రం టై రోడ్ దగ్గర డిఎస్పి లింగయ్య భూములు కోల్పోయిన రైతుల వద్ద క్షేత్రస్థాయిలో విచారణ నిమిత్తం వచ్చిన డిఎస్పి ని బాధితులు తమ బాధను వ్యక్తం చేసే సమయంలో స్థానిక ఎస్సై తమ పై అధికారుల డి.ఎస్.పి ఎదుటనే బాధితుల్ని సార్ ఉన్నారు లేకపోతే మీ సంగతి అని బెదిరస్తూ చెప్పడంపై డిఎస్పి లింగయ్య ఎస్సైని సమాధానం చేశారు దీంతో స్థానికులు ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఎస్సైని సస్పెండ్ చేయాలి అని భూముల ఆక్రమించుకున్న భూస్వాముల నుంచి తమ భూములను అప్పగించాలని డీఎస్పీ ముందు భూమి కోల్పోయిన బాధితులు తెలిపారు.

# వర్ధన్నపేట,కొత్తపల్లి గ్రామాలను సందర్శించిన కేంద్ర బృందం



**అక్షర విజేత వర్ధన్నపేట**

గ్రామాల సందర్శనలో భాగంగా కేంద్ర బృందం మొదట వర్ధన్నపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు.మంగళవారం గ్రామాల సందర్శన లో భాగంగా కేంద్ర బృందం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా 75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీఓ వెంకటరమణ కేంద్ర బృందం,కార్యాలయ అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చేరుకొన్న కేంద్ర బృందం అక్కడి నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి వెంకటరమణ,ఎంపిఓఏ ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు ఏ.రామారావు, పి.మురళీకృష్ణ,రాజు,ఈసిలు పాల్గొన్నారు.

## వేల్పూర్,వాడి,కొత్తపల్లి గ్రామాలలో పశువుల పాకలు,ఆర్సిపి పనులు ప్రారంభించిన, వేల్పూర్ కాంగ్రెస్ నాయకులు..



**అక్షర విజేత, మోర్తాడ్ :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని వాడి, కొత్తపల్లి, వేల్పూర్ గ్రామాలలో మంగళవారం రోజున పలు అభివృద్ధి పనులకు వేల్పూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రమేష్, రెడ్డోల్ల మహేందర్,బద్దం మహేందర్, సాయి కృష్ణ, అశోక్,నరసయ్య, ఎంపీడీవో బాలకిషన్,ఏపీవో అశోక్, టి ఏ శ్రీనివాస్ లు ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు పశువుల పాకలు, కోళ్ల ఫారాలుపెంపకం కోసం షెడ్డుల నిర్మాణాలకుపూజా కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగావేల్పూర్ మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అధికారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయం సహాయక గ్రూపు మహిళలకు మరింత ఉపాధి కల్పించి, వారికి రుణాలతో పలు అభివృద్ధి పనులు చేపట్టి, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా సదుద్దేశంతో, కాంగ్రెస్ ప్రభుత్వం కోళ్ల ఫారాలు, ఇతరాత్ర పలు పథకాలను, అభివృద్ధి పనులను, ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరు చేసి మహిళలఅభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలోముందుకు సాగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం




**అక్షర విజేత అయినవోలు**

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం,గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో నిర్వహించినట్టు పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో 66 పశువులు రాగా 26 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 ఆవులకు కృత్రిమ గర్భధారణ 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విఏ వినయ్,ఓయస్ రవి,గోపాలమిత్ర సూపర్వైజర్ వై రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు మల్లెపాక సంపత్,సూదగోని గోపాల్,మైదం రజిత పశువైద్య సిబ్బంది, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ నందు భారత రాజ్యాంగ దినోత్సవం

**అక్షర విజేత, బాల్కొండ :**



బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ నందు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రజియుద్దీన్ అస్లం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది , విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ విద్యార్థులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి

**అక్షరవిజేత, బాల్కొండ :**



చిట్టాపూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను బాల్కొండ మండల విద్య శాఖ అధికారి సందర్శించారు. విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాల పట్ల మండల విద్యాశాఖ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐదవ తరగతి విద్యార్థిని హాసిని పద్య పఠనము అందరినీ ఆకట్టుకుంది, కేవలము పద్యపటనమే కాకుండా గద్యపటనంలో కూడా మంచి ప్రావీణ్యం ఉండడం పట్ల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అభినందించారు, కేవలం ఈ ఒక్క విద్యార్థి కాకుండా చాలామంది విద్యార్థినిలు, విద్యార్థులు అనర్గళంగా చదవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, అందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు.

# పశువుల షెడ్డుకు భూమి పూజ చేసిన రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి





**అక్షర విజేత, బాల్కొండ :**

రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాజ్యాంగ విలువలను కాపాడి అందరూ సమానంగా ఫలాలు అందుకోవాలనే ఉదేశ్యంతో నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మన ఊరూలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా బాల్కొండ గ్రామంలో కోళ్ల ఫారం కు,కిసాన్ నగర్ లో పశువుల షెడ్డుకి,కొత్తపల్లి గ్రామంలో పశు వుల షెడ్డు కు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు అందరూ కాపాడాలని ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని రాజ్యాంగ హక్కుల ద్వారానే ఈరోజు అందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అధికార పదవులు అనుభవిస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేసిస్తున్న సందర్భంగా విజయోత్స,లు నిర్వహించడం జరుగుతుందని ఇచ్చిన హామీలను మరి ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని ,500 కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం కానీ ,ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం వంటి హామీలను నెరవేర్చిందని ,రైతు సోదరులకు ముఖ్యంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందని ,రుణమాఫీ కానీ రైతులకు ఫ్యామిలీ గ్రూపింగ్ ద్వారా రెండు లక్షల పైచిలుకు ఉన్నవారికి మాఫీ చేసే విధంగా ప్రాణాలిక సిద్ధం చేయడం జరిగిందని ,అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గుట్టలకు రోడ్లకు వెంచర్లుగా చేసిన భూములకు రైతుబంధు ఇవ్వడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగు చేసే భూములకే రైతు బంధు ఇవ్వాలని ఆలోచనతో సాగు భూమిని క్రమబధికరించి రైతుబంధు వేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్న సందర్భంగా రైతు బంధు కొంచెం ఆలస్యం అవుతుందని ,ప్రతి ఒక్కరికి రైతుబంధు త్వరలోనే వస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా బీజేపీ టీఆర్ఎస్ నాయకులు రైతు సోదరులను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బోనస్ వేయడం లేదని రైతులకు చెప్తున్నారని కానీ ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నారకం వడ్లకు బోనస్ వేసే ప్రక్రియను ప్రారంభించిందని, నిజామాబాద్ జిల్లాలో కూడా దాదాపు పదివేల మంది రైతులకు బోనస్ ఇవ్వడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు.ప్రతిపక్షాలు చెప్పిన అబద్ధపు మాటలు నమ్మిన రైతు బయంతో ప్రైవేటు వ్యక్తులకు తమ పంటను అమ్ముకున్నారని కానీ ఇప్పుడు బోనస్ వస్తున్న సందర్భంగా రైతు సోదరులు బాధపడుతున్నరాణి దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు ప్రశాంత్ రెడ్డి చెప్పాలన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీఎస్పీఎస్సీని ఆట బొమ్మగా చేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విద్యార్థికి కూడా అన్యాయం జరగకూడదని టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తునే యూపీఎస్సీ తరహాలో బలంగా రూపొందిస్తూ వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 52,000 ఉద్యోగాలను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం మానేసి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని ఇంకా ఏవైనా సలహాలు ఉంటే ముందుకు వచ్చి ప్రభుత్వానికి తెలియజేయాలని మానాల మోహన్ రెడ్డి ప్రతిపక్షాలకు సూచించారు.ఒక పక్కన గత ప్రభుత్వాలు రాష్ట్రన్ని విచ్ఛిన్నం చేశారు అని,రేవంత్ రెడ్డి విచ్ఛిన్నం అయిన రాష్ట్రన్ని బాగుచేస్తూనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతున్నారు అని ఆయన అన్నారు.

# కొనుగోలు కేంద్రం పరిశీలించిన రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్అన్వేష్ రెడ్డి



**అక్షరవిజేత,ఏర్గట్ల:**

మండలములోని తాళ్ల రాంపూర్ గ్రామములో ప్రభుత్వం వరి కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ కిషన్ ఖేతు అధ్యక్షులు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వములో వరికి క్వింటాలుకు ఐదు నుంచి ఎనిమిది కిలోల వరకు కడుత తీసుకొని రైతులను మోసము చేసి జేబు నింపుపుకొన్నారని, ఇప్పుడు అలాకాకుండా కడుత లేకుండానే వడ్లను ప్రభుత్వం తీసుకొన్న తర్వాత కాంటా అయిన మూడు నాలుగు రోజులలోని గతములో ఎప్పుడు లేని విధముగా రైతు ఖాతాలో డబ్బులు పడుతున్నావని, గత అసెంబ్లీ ఎన్నికాలలో మాట ఇచ్చినా ప్రకారం సన్నాలకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ కూడా వారంలోపు వెయ్యడం జరుగుతుందని కావున ప్రతి రైతు ప్రభుత్వ వరీ కొనుగులు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరినారు. త్వరలోనే రైతు భరోసా డబ్బులు మరియు మిగిలి పోయిన రైతు రుణ మాపి డబ్బులు బడ్జెట్ ప్రకారం రైతుల ఖాతాలో జమ అవడం ఖాయమని ఎవరు అధైర్యపడవద్దని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని ఓపిక పట్టాలని కోరినారు. రైతులు కూడా వ్యవసాయ విత్తనాలు తీసుకొనే ముందు అన్ని ఆలోచించి ప్రభుత్వం గుర్తింపు కంపెనీవి నాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమములో సొసైటి చైర్మెన్ పెద్దకాపుల శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సోమ దేవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేపు ప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ కొర్రుపల్లి లింగారెడ్డి, ముస్కు మోహన్ , దేశవోయిన సంజీవ్, దోంచంద వెంకట రెడ్డి, నాగేంద్ర కాలనీ శాంషేన్, రాంపూర్ కొట్టాల శ్రీనివాస్,మధు తదితరులు పాల్గొన్నారు.

## బాలరత్న పురస్కారం అందుకున్న ఏర్గట్ల విద్యార్థి శ్రీనిధి

**అక్షరవిజేత, ఏర్గట్ల :**



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాకర మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు గో జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం బాలరత్న పురస్కారం అందివ్వడం జరుగుతుంది.2024 సంవత్సరానికి గాను ఏరుగట్ల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న శ్రీ నిధి బాలరత్న, పురస్కారాన్ని అందుకుంది..కరాటే రంగంలో చక్కని ప్రతిభ కనబరిచి అనేక ప్రశంసలు పొందడమే కాక బ్లాక్ బెల్ట్ సాధించడం, సాహిత్య రంగంలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తున్నందుకు, ఈ పురస్కారాన్ని హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో మంగళవారం సాయంత్రం పురస్కార సభలో ముఖ్య అతిథులు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టర్ ఆచార్య గౌరీ శంకర్ గారు, హైకోర్టు అడ్వకేట్, ఆర్.టి.ఐ పూర్వ కమిషనర్ శ్రీ విజయ బాబు, ఇతర పెద్దల చేతుల మీదుగా బాలరత్న పురస్కారాన్ని అందుకున్నదని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి తెలిపారు, ఇంత గొప్ప పురస్కారాన్ని సంపాదించడమే కాకుండా పాఠశాల పేరును, గ్రామ పేరు దశ దిశల వ్యాప్తి చేసి అందరి మన్ననలు పొందిన శ్రీనిధి ని పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్ పవన్ ప్రసాద్ ప్రవీణ్ శర్మ, రాజనర్సయ్య, రాజేందర్, గంగాధర్, రాజశేఖర్, శ్రీనివాస్, సబిత ,ఇందిరా, నరేష్ ,రాజగోపాల్ ,ట్వింకిల్, జ్యోతి , గ్రామస్తులు అభినందించారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన మెడికల్ ఆఫీసర్

**అక్షర విజేత, మెండోరా :**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రణవ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన మెనూ నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలను విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మా వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. వారి వెంట పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మ, పీహెచ్ఎన్ శారద,సూపర్వైజర్ భీమన్న ,ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామానికి చెందిన మంద రాజేశ్వర్తలకు ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో,చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ఆస్పత్రికి తీసుకువెళ్లారు.చికిత్స నిమిత్తండబ్బులు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందనిఆస్పత్రి వైద్యులు తెలియజేశారు.ఈ విషయమై స్థానిక దొనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యూనియన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి దృష్టికి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మాణాల మోహన్ రెడ్డి వెంటనే స్పందించి, సీఎం దృష్టికి తీసుకువెళ్లి, దొనకల్ గ్రామానికి చెందిన మంద రాజేశ్వర్ చికిత్స నిమిత్తం, వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని, మాలల మోహన్ రెడ్డి మంజూరు చేయించి కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. దీంతో దోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,ఎల్ఓసి మంజూరు చేయించిన మానాల మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుస్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేశారు. బాధిత మంద రాజేశ్వర్ కుటుంబ సభ్యులుజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఏడాది భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించాలి...

**అక్షర విజేత, మోర్తాడ్ :**

భారతదేశంలో ప్రతి గ్రామంలో ప్రతి ఏడాది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను నిర్వహించాలని వేల్పూర్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు జాంబవ చాంబర్, ఉపాధ్యక్షులు టి. శివ,బి. వినయ్, గంగాధర్ లు అన్నారు. మంగళవారం రోజున వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామంలో గల పూజా కార్యక్రమాలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించి, 75 వ రాజ్యాంగ ఆమోద వేడుకలను నిర్వహించారు. షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు





**అక్షర విజేత గజ్వేల్:**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ప్రభుత్వ మహిళా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల రాజనీతి శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు సమాజంలో ఆత్మగౌరవాన్ని సామాజిక సమానత్వాన్ని కల్పించేందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.అలాంటి రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులైన లక్ష్మణ్,ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేష్,ప్రముఖ దంత వైద్యులు శ్రీధర్,గజ్వేల్ పట్టణ లయన్స్ క్లబ్ బాధ్యుడు పరమేష్ చారి,ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.ఈ సందర్భంగా పరమేష్ చారి మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆ అవకాశం రాజ్యాంగం కల్పించిందని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.కళాశాల అభివృద్ధిలో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అవగాహన చేసుకున్నప్పుడే మన హక్కులను సాధించుకోగలుగుతామని తెలియజేస్తూ ప్రతి విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినికి తన తరపున 5000 రూపాయల నగదు పురస్కారాన్ని అందిస్తానని తెలియజేశారు.ముఖ్య అతిథి లక్ష్మణ్ తమ తలకొక్కుల ఫౌండేషన్ తరపున అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రతి ఏటా ప్రతిభా పతకాలను అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే మరో అతిథి డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు అహల్య భాయ్ హెూల్కర్ గురించి తెలియజేస్తూ ఆమె స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలని సూచించారు.అలాగే కళాశాల అభివృద్ధిలో అన్ని విధాల సహకరిస్తామని తెలియజేశారు.కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సుజాత మరియు డాక్టర్ బి. మురళీధర్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతున్నది రాజ్యాంగం ఒక్కటేనని కాబట్టి సమాజంలోని అందరూ రాజ్యాంగ తాత్వికతను,స్ఫూర్తిని అర్థం చేసుకున్నప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీలత,ఐక్యుఏసి కోఆర్డినేటర్ లక్ష్మి,కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఉమారాణి,కస్తూరి భాయ్, డాక్టర్ శోభారాణి డాక్టర్ అర్చన,డాక్టర్ సరోజ డాక్టర్ శ్రీలత,డాక్టర్ బాలచంద్రం,రమణారెడ్డి,సరోజన,ఉమా రాణి,డాక్టర్ జ్యోతి అధ్యాపకేతర సిబ్బంది రమేష్,శ్యామ్,శ్రీధర్ మరియు ఇతర అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం మేరకే పాలన కొనసాగుతుంది



**అక్షర విజేత, మోర్తాడ్ :**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత,సీ.ఎం.రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించి ఆమోదింపబడ్డ రాజ్యాంగం రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. 75వ, రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అన్ని దేశాలలో రాజ్యాంగం రచించినప్పటికీ,మన ప్రజాస్వామ్య భారతదేశ ప్రజల కోసం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో లోని పార్టీ పౌరుడికి హక్కులు, విధులు, అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి పౌరుడు రాజకీయాల్లో రాణించాలని, రాజ్యాంగంలో ప్రజాస్వామ్య పద్ధతిలో హక్కులు కల్పించి రాజ్యాంగం రచించారు. అందుకే ప్రతి సంవత్సరం నవంబర్26న, రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు, సూచించారు.

## కమల్ షావలి దర్గా కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలిని ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డికి వినతి



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండలం లో దర్గా కమిటీ హాలు నిర్మాణం పూర్తి చేయడానికి ఎమ్మెల్యేకు వినతి పత్రం,తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,ని మహేశ్వరం గ్రామ హజరత్ సయ్యదినా కమల్ షావలి దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్, ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా . ఈ కార్యక్రమంలో అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్ . ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాబీరుద్దీన్ . యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ నవాజ్, తదితరులు ఎమ్మెల్యే,ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

## భీంగల్ ప్రెస్ క్లబ్ మండల కార్యవర్గ సభ్యులకు సన్మానం చేసిన బిజేవైఎం యూత్ నాయకులు...

**అక్షర విజేత, మోర్తాడ్ :**

భీంగల్ మండల నూతన మండల ప్రెస్ క్లబ్, అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను,భీంగల్



మండల బీజేవైఎం యూత్ నాయకులు భీంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులైన రవి, లింబాద్రి, కార్యవర్గ సభ్యులైన అంబాటి చంద్రంను,భీంగల్ మండల బీజేవైఎం ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను కలిసి,పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు భీంగల్ మండల బీజేవైఎం యూత్ నాయకులు నూతన భీంగల్ మండల ప్రెస్ క్లబ్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిజేవైఎం మండల అధ్యక్షుడు కొట్టలఅశోక్ మాట్లాడుతూ మీడియా ఏప్పుడు ప్రతిపక్షమే, ప్రజల సమస్యలను, ప్రభుత్వాలకు వినిపించడంలో, తమ పాత్ర ఎంతో ఉందని, ఇక ముందు ముందు భీంగల్ ప్రాంతంలో ప్రజల సమస్యలను, ప్రభుత్వాలకు వినిపిస్తున్న,ప్రతిపక్ష పార్టీ అయినా మా బిజెపి పార్టీని సపోర్ట్ చేయాల్సిందిగా మీడియా మిత్రులనుకోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు తక్కురి నికేష్, ప్రధాన కార్యదర్శి నవతేజ్, సోషల్ మీడియా పురస్తు దినేష్, లింబాద్రి ,భూషణ్, పాల్గొన్నారు.

## ఘనంగా భీమన్న కళ్యాణ - అన్నదానం

**అక్షరవిజేత, ముప్కాల్:**



మండల కేంద్రంలోని దూలగుట్ట సమీపంలో భీమన్న ఆలయం వద్ద అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహెూత్సవం జరిగిందని అధ్యక్షులు కంచు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఏర్పచిన నిప్పుల స్థితినీ ప్రతి ఒక్కరు ఉల్లాసంగా ఉత్సాహంగా దాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచందర్, సెక్రెటరీ గంగసాయన్న, ఉద్యోగుల సేవా సంఘము సెక్రటరీ రవి, అధికార ప్రతినిధి సతీశ్ తదితరులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంచు గంగాధర్, విజయ్, ముత్యం, కార్తీక్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ అన్నదానంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు



**అక్షర విజేత, బాల్కొండ :**

బాల్కొండ మండల కేంద్రంలో అన్ని పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని, రాజ్యాంగ ముసాయిదా కమిటీని గౌరవించడం మరియు గుర్తించడం కోసం 2015 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా (సంవిధాన్ దివస్) జరుపుకుంటున్నామని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అధ్యక్షతన సభ. భారతదేశం 26.11.1949 న రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ సంవత్సరాన్ని జరుపుకుంటుంది, అలాగే భారత రాజ్యాంగం యొక్క 75వ సంవత్సరాన్ని జరుపుకోవాలని ఒక సంవత్సరం కాలం ఈ కాలంలో పాఠశాలలు ఈ క్రింది కార్యకలాపాలను నిర్వహించాలి జడ్పిహెచ్ఎస్ బాల్కొండ పాఠశాలలో ఈరోజు ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చేత భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు అధికారులు

**అక్షర విజేత, మెండోరా :**



మండలం లోని చాకిర్యాల్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఎడి ఆంజనేయులు, ఏఈ బస్వరాజ్ ఆధ్వర్యంలో పశువుల కొట్టం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్బంగా వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈజీఎస్ ఫండ్ 98 వేల తో ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు.అధికారులతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజలు చేసి పశువుల కొట్టం నిర్మాణం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ,సెక్రటరీ శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు ఆరేపల్లి మురళి, అల్లం మధు,అధికారులు, నాయకులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత దళిత హక్కులకు మార్గదర్శకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని మరి జాతీయ చట్ట దినోత్సవంగాకూడా పిలుస్తారని అన్నారు. బిజెపి మండలం పార్టీ అధ్యక్షులు కోణం విట్టల్, ఓబిసి మోర్చా శ్రవణ్ కుమార్, బుడాల కృష్ణ, శ్రీశైలం, తదితరులున్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,ఏర్గట్ల :**

రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలను ఏరుగట్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,తో కూడిన భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని భారతదేశ జాతీయ సమైక్యతను అందరు కాపాడాలని ముఖ్యంగా విద్యార్థులు చక్కగా చదువుకొని, ఉన్నత స్థానంలో నిలబడి ఈ దేశ గౌరవాన్ని కాపాడినాడే నిజమైన రాజ్యాంగాన్ని కాపాడినట్లు అవుతుందని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమరగిరి కృష్ణాచారి తెలిపాడు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దిన్, ప్రసాద్, విజయ్ కుమార్, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్, గంగాధర్, రాజ నరసయ్య, రాజశేఖర్ గంగా మోహన్, నరేష్, ట్వింకిల్,జ్యోతి,సబిత,సమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, మెండోరా**

మండలంలోని పోచంపాడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాక్ పార్లమెంట్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాజ్యాంగ దినోత్సవ గీతం ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శుభ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ పీఠికకు డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా దేశ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సాంఘిక శాస్త్రాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయులు చెవిటి భూపతి, తిరుమల లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులందరికీ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.



# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం



అక్షర విజేత,నిజామాబాద్ సిటీ :

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని జిల్లా బిజెపి అధ్యక్షుడు కులచారి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947లో స్వాతంత్రం లభించిన రెండేళ్ల తర్వాత, రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 నాటి రాజ్యాంగ పరిషత్ ఆమోదించి స్వీకరించారని అన్నారు. అనంతరం 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందనీ,భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు, ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అని, జాతి,దేశ సమగ్ర నిర్మాణానికి వెన్నుముఖ రాజ్యాంగం అని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, 2015 అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడ్డ మన భారత రాజ్యాంగానికి ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నంబర్26, 2024 నుండి 26 నంబర్ 2025 వరకు సంవత్సరం పాటు జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్. స్వామి యాదవ్. నారాయణ యాదవ్. బద్దం కిషన్. సందీప్. ఇప్పాకాయల కిషోర్. గడ్డం రాజు. సంజీవ్. బాల కృష్ణ. సుక్క మధు.మల్లేష్ యాదవ్. మాస్టర్ శంకర్. పుట్ట విరెంధర్. సుదీర్. నరేష్. పాలిస్ శ్రీనివాస్. నిచ్చెంగ్ కృష్ణ. పద్మ రెడ్డి. రంజిత్. సాయి పవర్. పడాల భూపతి. మఠం పవణ్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :

ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన విజయోత్సవాలు మాన ఊరిలో పనుల జాతర కార్యక్రమం లో భాగంగా ముప్కల్ మండలం కొత్తపల్లి గ్రామంలో సమ జైడి నర్సారెడ్డి యొక్క గేదెల శెడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ నాయకులు గత వారం రోజులుగా రైతులను తప్పుదోవ పట్టిస్తూ అబద్ధాపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాలు రైతుల వద్దకు వెళుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల భయానికి గురైన రైతులు ఆందోళనతో ప్రైవేటు వ్యక్తులకు వారి వడ్లను అమ్ముకోవడం జరిగిందని, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించిన రైతులు నష్టపోవడం జరిగిందని, ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారొ టిఆర్ఎస్, బిజెపి నాయకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సోదరులు టిఆర్ఎస్, బిజెపి నాయకులు నమ్మవద్దని, ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ఆలస్యమైన గాని కచ్చితంగా పూర్తి చేస్తుందని, దానికి ఉదాహరణని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 500కే గ్యాస్ సిలిండర్ గాని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా గాని ,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ చేయడం జరిగింద నీ అన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, రుణమాఫీ కాని వారికి రెండు లక్షల పైచిలుకు రుణమున్న వారికి మాఫీ చేసే విధంగా ప్రాణాలిక సిద్ధం చేయడం జరుగుతుందని, త్వరలోనే అందరికీ రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని, రైతుబంధు వేయడం జరుగుతుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా ప్రతిపక్షాలుగా బిజెపి, టీఆర్ఎస్ నాయకులు రైతులకు అబద్ధపు మాటలు చెప్పి వారిని మోసం చేయవద్దని వారికి హితవు పలికారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులలో తమ వంతుగా పాలుపంచుకోవాలి, కానీ అబద్ధాలు చెబుతూ ప్రజల నష్టానికి కారకులు కావద్దని టీఆర్ఎస్, బిజెపి నాయకులకు హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన విచ్ఛిన్నత వల్లే పథకాలు అమలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుంది, కానీ ఖచ్చితంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మొహినోద్దీన్,వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, ముప్కళ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి,సొసైటీ అధ్యక్షులు జాక్క రాజేశ్వర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్,రాజ్ కుమార్ సుంకరి,మహేష్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్,రాజ్ వెంకట్ రెడ్డి,రాకేష్,రాజ రెడ్డి,లక్ష్మణ్, పాల్గొన్నారు.



# దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,మహమూద్ అలీ





అక్షర విజేత మహేశ్వరం

భారత రాష్ట్ర సమితి రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శంషాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అధ్యక్షతన జరిగింది. పరిశీలకులు మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ , మాజీ విద్యాశాఖ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ , అంజయ్య యాదవ్ , యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి , మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ ముఖీం , దీపామల్లేష్ , చిలకమర్రి నర్సింహ్మ , దేశమోళ్ల ఆంజనేయులు , సాయిబాబా , పెద్దసంఖ్యలో అన్ని నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**వసతి గృహ బాలికలకు రోడ్డు భద్రత పై అనేక సూచనలు సలహాలు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని డి టి ఓ ఉమమహేశ్వర్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిజామాబాద్ పట్టణంలో గల బిసి బాలికల సంక్షేమ వసతి గృహంలో రవాణా శాఖ, రక్షణ శాఖ సంయుక్త సమన్వయంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి డి టి ఓ ఉమమహేశ్వర్, బిసి సంక్షేమ శాఖ అధికారి స్రవంతి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అలాగే బోధన్ పట్టణ ఎస్ఐ మహేష్, అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ నర్సయ్య ఐడార్ జిల్లా మేనేజర్ వర్షా హాజరై వసతి గృహ బాలికలకు రోడ్డు భద్రత పై అనేక సూచనలు సలహాలు మౌఖికంగా వీడియోల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారిణి వాణి,శోభ, అంజుమ్ పాల్గొన్నారు.

# పశువుల షెడ్డు రైతులకు మేలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్దశంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా మన ఊరిలో పనుల జాతర ద్వారా రైతులు పశువుల పాకలు, సద్వినియోగం చేసుకోవాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా స్పష్టం చేశారు. మంగళవారం పశువుల షెడ్డు ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈజీఎస్ ఇంచార్జ్ ఏపిఓ నవాజ్, టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, పంచాయతి కార్యదర్శి స్వప్న, తదితరులున్నారు.

# ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి

: ఇంటర్ పరీక్ష ఫీజు గడువును డిసెంబర్ 3వ తేదీ వరకు ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం పొడిగించిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని గురుకుల జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాల్ లు విద్యార్థులు అందరితో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ మూడో తేదీ వరకు ఫీజు చెల్లింపజేయాలని తెలియజేశారు. 100 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 4వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు చెల్లించవచ్చని, 500 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు చెల్లించవచ్చని, అలాగే వెయ్యి రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ సాధనకై కెసిఆర్ చేపట్టిన దీక్షా దివాస్ చారిత్రక ఘట్టం



**ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన గొప్ప నేత కేసీఆర్**
**ఆయన పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం**
**సీఎం రేవంత్ ది బూతులనోరు.. అబద్దాల కోరు**
**దీక్షాదివస్ న్నాహక సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన కేసీఆర్ దీక్షాదివస్ చారిత్రక ఘట్టమని, ప్రజల చేతిలో తిరుగులేని బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఈనెల 29 తేదీన చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అని అభివర్ణించారు. నాడు తెలంగాణ ద్రోహులను తరిమికొట్టింది ఈ బ్రహ్మాస్త్రమేనని, నేడు మళ్లీ చిట్టినాయుడి ముసుగులో ఉన్న ద్రోహులను తరిమికొట్టేది ఈ బ్రహ్మాస్త్రమే అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షా దివస్ చెరగని సంతకమయితే, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అంతులేని అవినీతి సంతకమన్నారు. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29,2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను,36 పార్టీలను ఒప్పించి,మెప్పించిన గొప్పతనం కేసీఆర్ దన్నారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం,ప్రతి మనిషి బతుకు చితికి పోయిందన్నారు.మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అవే నిర్భంధాలు,అవే అణచివేతలు,అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తు న్నాయన్నారు.సీఎం రేవంత్ ది బూతులనోరు. ఆయనొక అబద్దాల కోరు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణకు మళ్లీ అదే అంధకారం వచ్చింది. చిట్టినాయుడి చిల్లర పాలనలో సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు. కాంగ్రెస్ కాలకేయుల చేతిలో ప్రజలు దగా పడ్డరని, రేవంత్ రెడ్డి కి దమ్ముంటే ప్రజలకు సమాధానమివ్వాలని , 2లక్షల రుణమాఫీని ఇంకా ఎందుకు పూర్తి చేయలేదన్నారు. రైతులు,కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా ఎందుకు ఇవ్వడంలేదన్నారు.ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న 12 వేలు ఎందుకు ఇవ్వలేదని, పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైందని, మీ ఏడాది పాలన అంత బాగుంటే అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి ఎందుకు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్షా దీవాస్ జిల్లా ఇంఛార్జ్ ఫారుక్ హుస్సేన్,మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,బాజిరెడ్డి గోవర్దన్,మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు,సీనియర్ నాయకులు రాజారాం యాదవ్,రాంకిషన్ రావు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్స్ పండ్ల తోట పెంపకము ప్రారంభించిన ఎంపీడీవో శైలజ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం లో ఉపాధి హామీ పనుల పండుగ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీ నందు వివిధ రకాల పనులను ప్రారంభించరు,ఇందులో భాగంగా మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి, మన్సాన్ పల్లి గ్రామపంచాయతీ నందు సామ సోమిరెడ్డి మరియు సామ సురేందర్ రెడ్డి, పొలం నందు ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న డ్రాగన్ ఫ్రూట్ పండ్ల తోటల పెంపకం ను ప్రారంభించడం జరిగింది. ఉపాధి హామీ నందు పండ్ల తోటల పెంపకం ను ప్రోత్సహించడం జరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్ అర ఎకరమున కు అయ్యే మొత్తం ఖర్చు 272319 రూపాయలను రైతు కు పూర్తి స్థాయిలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఇందులో కూలీల ఖర్చు 121323రూ, మెటీరియల్ కింద 144000 రూపాయలను చెల్లించడం జరుగుతుంది. రైతులకు ఉపయోగపడే పండ్ల తోటల పెంపకం ను రైతులందరూ కూడా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో, తెలియజేశారు. ఇట్టి ప్రోగ్రామ్ కు రైతులు కూలీలు, పంచాయతీ సెక్రెటరీ, టి ఏ, ఈసీ, మరియు ఏపీఓ హాజరయ్యారు.

# అమీర్పేట్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ముఖ్యఅతిథిగా, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య**



అక్షర విజేత మహేశ్వరం

శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 16 వార్షికోత్సవ ఊరేగింపు కళ్యాణ ఉత్సవానికి వచ్చిన ముఖ్య అతిథిగా వచ్చిన మహేశ్వరం మండలం మార్కెట్ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, అమీర్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్ , మాజీ ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ ,మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప , మరియు అమీర్పేట గ్రామ మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు ఎర్ర చంద్రమోహన్ , మరియు గ్రామ మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు కడల భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంటా ఈశ్వరయ్య , అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి , ఎర్ర నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుల, ఈ యొక్క బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనరు,ఓం నమో వెంకటేశాయ నమః